ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మున్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## బీదర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

బైకును ఢీకొని బోల్తాపడ్డ కర్నారటక ఆర్టీసీ బస్సు
- ప్రమాదంలో ముగ్గురు మృతి...ఇద్దరు సంగారెడ్డి వాసులు

➤ 2వ పేజిలో..

WEDNUSDAY 13TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 56 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 13 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 56 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

- పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం
- సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,మే12 : జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత

➤ మిగతా 2వ పేజిలో..

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

- సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు



హైదరాబాద్,మే12 ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను

➤ మిగతా 2వ పేజిలో..



## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

**పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి**

గజ్వేల్,మే12 బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఆరు గంటలుగా కొనసాగింది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరిగినట్లు సమాచారం. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు

➤ మిగతా 2వ పేజిలో..

## దేశంలో తగినన్ని ఇంధన నిల్వలు

**ప్రస్తుతానికి లోటు లేదన్న కేంద్రమంత్రి**

న్యూఢిల్లీ,మే12 దేశంలో ఇంధన సరఫరాకు ఎలాంటి సమస్య లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి అన్నారు. సీఐఐ వార్షిక వాణిజ్య సదస్సులో మంగళవారంనాడు ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ప్రస్తుతం 69 రోజులకు సరిపడా క్రూడాయిల్, ఎల్ఎన్‌జీ నిల్వలు, 45 రోజులకు సరిపడా ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా, నిరంతరాయ సరఫరాకు వీలుగా ప్రభుత్వం ఎల్‌పీజీ ఉత్పత్తిని రోజుకు 35,000-36,000 టన్నుల నుంచి 54,000 టన్నులకు పెంచిందని హర్దీప్ సింగ్ పురి చెప్పారు. ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవన్నారు. సంక్షోభాన్ని బాధ్యతాయుతంగా ఎదుర్కొంటున్నామని, ఎక్కడా ఎలాంటి డ్రై-ఔట్లు లేవని చెప్పారు. ఇంధన సరఫరా గొలుసు

➤ మిగతా 2వ పేజిలో..



## అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

➤ మిగతా 2వ పేజిలో..

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,మే12 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో

➤ మిగతా 2వ పేజిలో..

## లక్షల మంది విద్యార్థుల క లలు కల్లలు



**నీట్ పరీక్ష రద్దుపై మండిపడ్డ రాహుల్**

న్యూఢిల్లీ,మే12 నీట్ ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల మంది కష్టాన్ని, కలల్ని బీజేపీ ప్రభుత్వం ఛిద్రం చేసిందని విమర్శించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తును కాలరాసే నేరమని ఆరోపించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో రాహుల్

➤ మిగతా 2వ పేజిలో..

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## బీదర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

సంగారెడ్డి,మే12 కర్ణాటకలోని బీదర్ సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారిపై వెళ్తున్న బైక్‌ను కర్ణాటక రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు ఢీ కొట్టింది. అనంతరం ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బీదర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు సంగారెడ్డి జిల్లా వాసులు ఉన్నారని పోలీసులు వివరించారు. బీదర్ నుంచి ఆర్టీసీ బస్సు హైదరాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై మృతుల కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు.

## అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ

- ప్రమాణ కార్యక్రమానికి ప్రధాని హాజరు
- ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు రాక

గౌహతి,మే12 అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వశర్మ ప్రమాణస్వీకారం చేశారు.అస్సాంలో వరుసగా రెండోసారి సీఎం పదవిని చేపట్టిన తొలి భాజపా నేతగా హిమంత నిలిచారు. ఆయనతో పాటు మరో నలుగురు మంత్రులు ప్రమాణం చేశారు. ఉదయం 11.40 గంటలకు గువాహటిలోని వెటర్నరీ కాలేజీ ఫీల్డ్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిశ్వ శర్మతో పాటు బీజేపీ నుంచి ఇద్దరు, ఏజీపీ, బీపీఎఫ్ నుంచి ఒక్కొక్కరు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అస్సాంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇది వరుసగా మూడోసారి కాగా, అసోం ముఖ్యమంత్రిగా శర్మ పగ్గాలు చేపట్టడం రెండోసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు హాజరయ్యారు.

హిమంత బిశ్వ శర్మతో పాటు రామేశ్వర్ తేలి, అతుల్ బోరా, చరణ్ బోరో, అజంతా నియోగ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, కొత్త టీమ్‌తో కలిసి పూర్తి అంకితభావంతో పటిష్టమైన, మరింత అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన అస్సాంను నిర్మిస్తామని శర్మ ప్రకటించారు. హిమంత బిశ్వ శర్మ తొలిసారి 2021లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చింది. మొత్తం 126 స్థానాల్లో ఎన్డీయే 102 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 82 సీట్లు దక్కించుకోగా, భాగస్వామ్య పార్టీలైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ సారథ్యంలోని కూటమికి 19 సీట్లు వచ్చాయి. భాజపా ఒక్కటే 82 సీట్లు గెలుచుకోగా.. దాని కూటమి భాగస్వాములైన ఏజీపీ, బీపీఎఫ్ చెరో 10 సీట్లు దక్కించుకున్నాయి. దీంతో ఎన్డీఏ రాష్ట్రంలో వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి ముందు వేదిక వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తచ్చాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. తనిఖీ చేయగా అతడి వద్ద తుటాలు లభ్యమయ్యాయి. వెంటనే అనుమానితుడిని బసిస్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టామన్నారు. హిమంత ప్రమాణస్వీకార కార్యక్రమానికి పీఎం మోదీ సహా పలువురు కీలక నేతలు హాజరైన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## బిఆర్ఎస్ ముఖ్యనేతలతో కెసిఆర్ భేటీ

ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా సుదీర్ఘ చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పార్టీ బలోపేతం, కొత్త కమిటీల నియామకంపై దృష్టి సారించారు.

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ



శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్దిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిథిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్దిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్దిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించా లన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పిడిలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెన్ఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశిరచారు. అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్?పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజ్రస్టార్ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు వివాదాలకు ముగింపు పలికేలా రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## లక్షల మంది విద్యార్థుల కలలు కల్లలు

గాంధీ ఓ ట్వీట్ చేశారు. దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగాలు, ఎన్నో కుటుంబాల ఆశలు ఈ అవినీతి పాలన వల్ల నాశనమయ్యాయని రాహుల్ గాంధీ అన్నారు. కొంతమంది తండ్రులు అప్పులు చేశారని, తల్లులు తమ నగలు అమ్మారని, లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివారని, అయితే పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో అవినీతి వారికి శాపంలా మారాయని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటోందని, నిజాయతీగా చదివిన విద్యార్థులే శిక్ష అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టం కాదు.. డబ్బు, పరిచయాలే భవిష్యత్తును నిర్ణయిస్తే విద్యకు అర్థమేంటి? ప్రధాని చెప్పే అమృత కాలం దేశ యువతకు విష కాలంగా మారింది' అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## దేశంలో తగినన్ని ఇంధన నిల్వలు

స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. పశ్చిమాసియా సంక్షోభం నుంచి ఆర్థిక ఒత్తిళ్లను తగ్గించేందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల తగిన సూచనలు చేసిన్టటు కేంద్ర మంత్రి చెప్పారు. ప్రధానమంత్రి గత ఆదివారంనాడు హైదరాబాద్‌లో తెలంగాణ బీజేపీ నిర్వహించిన సదస్సులో దేశ ప్రజలకు పలు సూచనలు చేశారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, సిటీల్లో మెట్రో రైల్ సేవలు, కార్‌పూలింగ్ సేవలను ఉపయోగించుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, పార్సిల్స్ కోసం రైల్వే సేవలు వినియోగించుకోవాలని, వర్క్ ఫ్రం హోంకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్య నిల్వలను కాపాడుకునేందుకు ఏడాది పాటు బంగారం కొనుగోళ్లు, విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కోరారు.

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

- చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది
- పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్

హైదరాబాద్,మే12 తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. 'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఉదయనిధి మరోమారు అనుచిత వ్యాఖ్యలు

- సనాతన ధర్మంపై నోరు పారేసుకున్న డిఎంకె నేత
- ఉదయనిధి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

చెన్నై,మే12 తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మూడేళ్ల క్రితం ఉదయనిధి సనాతన ధర్మంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చుతూ దానిని నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పలువురు కోర్టులలో పిటిషన్లు కూడా వేశారు. తాజాగా, మంగళవారం మధ్యాహ్నం తమిళనాడు అసెంబ్లీలో కూడా ఉదయనిధి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని అసెంబ్లీ వేదికగా ప్రసంగించారు. అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన జె.సి.డి. ప్రభాకర్‌ను అభినందిస్తూ చేసిన ప్రసంగంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్య చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసన్ ఘాటుగా స్పందించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ఆయన మారలేదని విమర్శించారు. డీఎంకే నిజంగా ఇదే సిద్ధాంతాన్ని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు .హిందూ మతాన్ని నిర్మూలించడమే ఉదయనిధి స్టాలిన్, డీఎంకేల విధానమైతే, దానిని వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సమయంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం నిర్మూలన గురించి ఎందుకు మాట్లాడలేదు. ఎన్నికల ప్రచారం చివరి రోజున 'మేం హిందువులకు వ్యతిరేకం కాదు' అని స్టాలిన్ ఎందుకు చెప్పుకున్నారు' అని శ్రీనివాసన్ ప్రశ్నించారు.

## ప్రతిభ చాటుతున్న బీసీ సంక్షేమ స్కూళ్ల విద్యార్థులు

- టెన్త్‌లో ర్యాంకులు సాధించిన వారికి మంత్రి అభినందనలు
- 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమొంటోలు

విజయవాడ,మే12 టెన్త్ క్లాస్‌లో మంచి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులను మంత్రి సవిత సత్కరించారు. దాదాపు 400 మంది విద్యార్థులకు పురస్కారాలు, మెమోంటోలను అందజేశారు. టెన్త్ క్లాస్‌లో ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థిని, నంద్యాలకు చెందిన సాయి శ్రీ 596 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం అంతా బీసీ సంక్షేమ స్కూల్స్‌వైపే చూడ్డానికి కారణం ప్రిన్సిపాల్స్, సెక్రటరీస్, డైరెక్టర్లు అని అన్నారు. బీసీ సంక్షేమ స్కూళ్లలో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు నిరూపించారన్నారు. వేదిక మీద చాలామంది గవర్నమెంట్ స్కూళ్లలో చదువుకున్నవారే ఉన్నారన్నారు. 'తల్లిదండ్రులు మమ్మల్ని నమ్మి.. మీ బిడ్డలను బీసీ సంక్షేమ స్కూల్స్‌కు పంపించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు' అని మంత్రి అన్నారు. తల్లిదండ్రులు కోరుకున్న విధంగానే విద్యార్థులకు మంచి మార్కులు వచ్చాయని తెలిపారు. రోజుకి 20 గంటలు పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సంక్షేమ స్కూల్స్‌పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లు రూ.110 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మస్కిటో మెష్, ఇన్వెటర్స్, ఆర్వో ఎ÷-లాంట్స్, సన్న బియ్యం, 100 డేస్ యాక్షన్ ఎ÷-లాన్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' అందిస్తున్నామన్నారు. విద్యతో పాటు స్పోర్ట్స్ డెవలప్ చేసే దిశగా కృషి చేస్తున్నామని మంత్రి చెప్పారు. 1500 టాయిలెట్స్ బీసీ స్కూళ్లలో రెడీ అవుతున్నాయని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం మంచి రాజధాని నిర్మిస్తున్నామని తెలిపారు.

## మైనర్ బాలికపై అఘాయిత్యం హేయమైన చర్య

- కేంద్ర మంత్రి కుమారుడిని తక్షణమే అరెస్ట్ చేయాలి
- బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష.




పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 12 / అక్షరం న్యూస్ -:

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఒక 17 ఏళ్ల మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి ఉష మాట్లాడుతూ ఒక తండ్రిగా తన కుమారుడిని క్రమశిక్షణతో పెంచడంలో బండి సంజయ్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. గత కొన్ని నెలలుగా ఆ బాలికను వేధింపులకు గురిచేస్తున్నా, నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో కేసు నమోదు చేయడానికి పోలీసులకు మూడు రోజులు పట్టడం సిగ్గుచేటన్నారు. పోక్సో కేసు నమోదైనప్పటికీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారని, చట్టం ఎవరికైనా ఒక్కటేనని ఆమె స్పష్టం చేశారు. బాధితురాలి తల్లిదండ్రులను పిలిపించి భయభ్రాంతులకు గురిచేస్తూ, కేసు వెనక్కి తీసుకోవాలని బండి సంజయ్ బెదిరింపులకు పాల్పడటం ఆయన అధికార గర్వానికి నిదర్శనమని ఉష ఆరోపించారు. నిందితుడిని కాపాడే ప్రయత్నం చేస్తున్న బండి సంజయ్‌ను కూడా ఈ కేసులో నిందితుడిగా చేర్చాలని, విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో జోక్యం చేసుకుని, నేరస్తుడు ఎంతటి వారైనా వదలకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ సే బేటీ బచావో అనే పరిస్థితి నేడు దేశంలో నెలకొందని, తెలంగాణ ఆడబిడ్డలకు రక్షణ కల్పించే వరకు తమ పోరాటం ఆగేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మహిళ కన్వీనర్ సిరవేణ స్వప్న,రామిళ్ళ శారద,, అరుణ, శారద, రాజమ్మ, మొలుమూరి శేఖర్, అబ్దుల్ మాలిక్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి

- అన్నదానం మజ్జిగ పంపిణీ.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 12/ అక్షరం న్యూస్ -:

హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని 23వ వార్డు ప్రగతినగర్ ఇండియా మిషన్ స్కూల్ విజయ్ కిరాణం వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ పతాక ఆవిష్కరణ నిర్వహించారు. గత 13 ఏళ్లుగా ఇక్కడ హనుమాన్ గద్దె నిర్మించి పతాకావిష్కరణ చేస్తూ. జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు కాసనగొట్టు విజయ్, పోతరాజుల సంపత్ కుమార్, లోకే వేణుగోపాల్ తెలిపారు. అనంతరం ప్రజలకు అన్నదానంతోపాటు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జడల సురేందర్, ముఖ్య అతిథిగా పాల్గొనగా వార్డు ప్రజలు డాక్టర్ కృష్ణారెడ్డి, బాలసాని రమేష్ గౌడ్, నాగపురి బాపు, చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, పెద్దపెల్లి సత్యనారాయణ, కావేటి చందు, సత్యం, సాగర్, సత్యనారాయణరెడ్డి, మహిళలు భూదేవి, శైలజ, హారిక, విజయ, గోపమ్మ, వార్డు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న సేవలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / మే 12 / అక్షరం న్యూస్ -:

తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని మంగళవారం హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వి ప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు దర్శించుకున్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ విజయరమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అంజన్న దయతో పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు

## బీర్ల ఐలయ్య కృషితో మదర్ డైరీకి భారీ ప్రోత్సాహం పాడి రైతుల అభివృద్ధికి మరో ముందడుగు



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 12 / అక్షరం న్యూస్ -: మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో బీర్ల అయిలయ్య నేతృత్వంలో మదర్ డెయిరీ అభివృద్ధికి కీలక అడుగు. మదర్ డెయిరీ అభివృద్ధికి భారీ ఊతం ఎన్.డి.డి.బి తో కీలక ఒప్పందం. పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం మదర్ డెయిరీకి రూ.10 కోట్ల చెక్కు అందజేత. మదర్ డెయిరీ బలోపేతానికి ఎన్.డి.డి.బి సహకారం రైతులకు శుభవార్త. పాడి పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణలో కొత్త ఒప్పందం ఉమ్మడి నల్గొండ రంగారెడ్డి జిల్లా పాడి రైతులకు లాభదాయకంగా మారనున్న ఎన్.డి.డి.బి -మదర్ డెయిరీ ఒప్పందం. మదర్ డెయిరీ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల ఆర్థిక సహాయం. ఎన్.డి.డి.బి మదర్ డెయిరీ ఒప్పందంతో పాడి రైతుల్లో ఆనందం. బీర్ల అయిలయ్య కృషితో మదర్ డెయిరీకి భారీ ప్రోత్సాహం. పాడి రైతుల అభివృద్ధికి మరో ముందడుగు మదర్ డెయిరీకి నిధుల మంజూరు.

## ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ కు స్వాగతం పలికిన మొహమ్మద్ అయూబ్



వరంగల్ జిల్లా / పరకాల / మే 12 / అక్షరం న్యూస్ -:

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రథసారథి మహేష్ కుమార్ గౌడ్ ను పరకాల నియోజకవర్గం ముస్తాల పెల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో విచ్చేసిన సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ శాలువా కప్పి స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమంలో హనంకొండ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, భూపాలపల్లి శాసనసభ్యులకు గండ్ర సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ నాయకుడు అయితే క్రాంతి, ఆరెల్లి రవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలాధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి



- బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్.
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు.... రంగారెడ్డి జిల్లా
- మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిబీమ్ భరత్.

రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 12: అక్షరం న్యూస్ -:

పోక్సో కేసులో బిజెపి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ పై 17 సంవత్సరాల అమ్మాయి పై లైంగిక వేధింపుల కేసు నమోదు అయి మూడు రోజులు గడిచినా ఇప్పటివరకు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం పట్ల రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ మూడు రోజులుగా బాధిత కుటుంబం న్యాయం కోసం తిరుగుతున్నా పోలీసులు కేసును పట్టించుకోలేదని ఆరోపించారు.బాధితురాలి కుటుంబాన్ని రాజకీయ ప్రభావంతో బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చట్టం ముందు అందరూ సమానమైతే, పోక్సో వంటి తీవ్రమైన కేసులో ఆలస్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ సంబంధాలు, ఒత్తిళ్లు కారణంగా కేసు దర్యాప్తు ఆలస్యం అవుతోందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. పిల్లల భద్రతకు సంబంధించిన కేసుల్లో రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజలు ఉద్యమాలకు సిద్ధమవుతారని

శ్రీజ్యోతిభీమ్ భరత్ హెచ్చరించారు.

## హిందూ ఏక్తా యాత్రకు భీమదేవరపల్లి మండలం నుంచి భారీగా బీజేపీ శ్రేణుల తరలింపు



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి / మే 12 / అక్షరం న్యూస్ -:కరీంనగర్‌లో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రకు భీమదేవరపల్లి మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మంగళవారం బయలుదేరారు.ఈ సందర్భంగా భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ హిందూ సమాజ ఐక్యత సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ఈ యాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు.దేశ సమగ్రత, సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. యువతలో జాతీయ భావన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున యాత్రకు తరలివెళ్లడం విశేషమన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో బండి సాయి భగీరథ ను వెంటనే అరెస్ట్ చేయాలి

- బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్
- బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు.



రంగారెడ్డి జిల్లా /:శంకర్పల్లి/ :మే 5 / అక్షరం న్యూస్ - :

పోక్సో కేసులో బిజెపి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ పై 17 సంవత్సరాల అమ్మాయి పై లైంగిక వేధింపుల కేసులో  కేసు నమోదు అయి మూడు రోజులు గడిచినా ఇప్పటివరకు నిందితుడిని అరెస్ట్ చేయకపోవడం పట్ల సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి  లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సిటిజన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాజులుగా బాధిత కుటుంబం న్యాయం కోసం తిరుగుతున్నా పోలీసులు కేసును పట్టించుకోలేదని ఆరోపించారు. బాధితురాలి కుటుంబాన్ని రాజకీయ ప్రభావంతో బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.చట్టం ముందు అందరూ సమానమైతే, పోక్సో వంటి తీవ్రమైన కేసులో ఆలస్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ సంబంధాలు, ఒత్తిళ్లు కారణంగా కేసు దర్యాప్తు ఆలస్యం అవుతోందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంలో ఒక అమ్మాయికి జరిగిన అన్యాయం పై మండల మరియు మున్సిపల్ కాంగ్రెస్ మరియు బిజెపి నాయకులు మద్దతు తెలిపాలని కోరారు.పిల్లల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రభుత్వం రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజలు ఉద్యమాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ  కార్యక్రమం లో శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్, మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి,  మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి,మాజీ ఎంపీపీ ధర్మన్న గారి గోవర్ధన్ రెడ్డి,  చెందిప్ప సర్పంచ్  మల్లికార్జున్, కౌన్సిలర్లు, ఉషా కిరణ్ విజయ్ కుమార్, బానూరి కృష్ణ, మాజి కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, వడ్డే మహేష్, మాజీ సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బుల్కాపూర్ మాజీ వార్డ్ సభ్యులు మల్లారెడ, జులకంటి మహేందర్ రెడ్డి,అశోక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ వాఖ్యలు..

- తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్.



హన్మకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ఎల్కతుర్తి / మే 12/ అక్షరం న్యూస్ -:

మోడీ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా ఉన్నాయి.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శనిగారపు వెంకటేష్ విమర్శించారు. మంగళవారంహనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శనిగారపు వెంకటేష్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర రాజధానికి రావడం ఆనందకరమేనని అయితే తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడకుండా పెట్రోలు,డీజిల్, వంటనూనె వాడొద్దని వ్యాఖ్యానించడం ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు.దేశ అభివృద్ధిలో తెలంగాణకు కీలక పాత్ర ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి తగిన ఆర్థిక వనరులు బడ్జెట్ కేటాయింపులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. తెలంగాణకు నయాపైసా కేటాయించకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.అదే సమయంలో తెలంగాణకు వచ్చి తాము నీతిమంతులమని బీజేపీ ప్రభుత్వం మాట నిలబెట్టుకునే ప్రభుత్వమని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని అన్నారు.ఒకవైపు బైక్ ర్యాలీలు,భారీ కాన్వాయ్‌లు నిర్వహిస్తూ మరోవైపు ప్రజలకు ఇంధనం వాడొద్దని చెప్పడం చిన్నపిల్లల చేష్టల వంటిదని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు ప్రజలకు భరోసా కల్పిస్తున్నాయని ప్రజా సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ అభివృద్ధికి అనుగుణంగా ఆర్థిక వనరులు బడ్జెట్ కేటాయింపులు చేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.లేకపోతే తెలంగాణ ప్రజల వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే రాబోయే రోజుల్లో బీజేపీకి, అలాగే రాష్ట్రంలోని ఎనిమిది మంది బీజేపీ ఎంపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## కిక్ బాక్సింగ్ లో ముల్కనూర్ విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 12 / అక్షరం న్యూస్ -:

రంగారెడ్డి జిల్లాలో ఈనెల 9, 10 తేదీల్లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్,2026లో హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం

ముల్కనూర్ గురు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. అకాడమీ నుంచి 10 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని స్వర్ణ,రజత, కాంస్య పతకాలు గెలుచుకుని జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని కోచ్ సిరిగిరి సాంబశివ, మాస్టర్ సిరిగిరి తిరుపతి తెలిపారు.కొర్ర సాత్విక్,గొల్లన శ్రీనిధి స్వర్ణ పతకాలు సాధించగా పలువురు విద్యార్థులు రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. కోచ్ సిరిగిరి సాంబశివ సీనియర్ పాయింట్ ఫైట్ 94 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించారు. పతక విజేతలు రాబోయే నేషనల్ సబ్‌జూనియర్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విజేతలను ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, శ్రీ రామాంజనేయులు, తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.



# మిషన్ భగీరథ పథకం అమలులో ప్రభుత్వం విఫలం

- ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధుల మంజూరులో సర్కార్ నిర్లక్ష్యం.
- నీటిపథకాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి.
- నిధుల కొరత సాకుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు.
- తాగునీటి సమస్యను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించాలి.
- సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేకపోతే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం.
- ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.
- నీటి సరఫరా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.
- ?కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం / మే 12 / అక్షరం న్యూస్ -: ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణం, బోర్ల తవ్వకం పనుల పురోగతిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమని చెప్పుకుంటున్న మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో విఫలమైందని, పనుల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నిధుల మంజూరు విషయంలో ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఆయన నిలదీశారు. నీటి సమస్య పరిష్కారం కోసం తాను అందించిన ప్రతిపాదనలను ప్రభుత్వం పక్కన పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా ప్రజలు అల్లాడకుండా నిరంతరం నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నిధుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, అయితే ఉన్న వనరులతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అధికారులు తిరుమలేశ్, శివయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ రాజీనామా చేయాలి

- తన కుమారుడిపై కేసు నమోదు చేయాలి..
- మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ డిమాండ్.
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ విమర్శలు.



హనుమకొండ జిల్లా /భీమదేవరపల్లి /మే 12/ అక్షరం న్యూస్ -: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని హనుమకొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ డిమాండ్ చేశారు.మంత్రి కుమారుడు సాయి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఆయన కోరారు.మంగళవారం హన్మకొండ జిల్లా

భీమదేవరపల్లి మండల ముల్కనూర్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సుధీర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు.చట్టం ముందు అందరూ సమానమేనని అధికారంలో ఉన్నవారికి ప్రత్యేక రక్షణ ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం జరగాలంటే సంబంధిత వ్యవహారంపై పారదర్శక దర్యాప్తు జరగాలని డిమాండ్ చేశారు.

బీజేపీ నాయకులు కేవలం జై,శ్రీరామ్ నినాదాలకు మాత్రమే పరిమితం కాకుండా శ్రీరాముడి ఆదర్శాలను కూడా ఆచరించాలని సూచించారు. మహిళల భద్రత బాలల రక్షణ అంశాల్లో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే కొన్ని ఆంధ్రా పత్రికల యాజమాన్యాలు తెలంగాణ పట్ల ఇప్పటికీ వివక్షతో వ్యవహరిస్తున్నాయని తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. అనంతరంబీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న బండి తన నాయకత్వం వైఖరిని మార్చుకోవాలని అన్నారు.వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుని నిజానిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొప్పూరు సర్పంచ్ గద్ద కుమారస్వామి,గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్,ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి తిరుపతిరావు, శనిగరపు సదానందం, ధర్నా శ్రీనివాస్, బొల్లంపల్లి సుకుమార్, తాళ్ల జయంత్, వేముల సాధన రమేష్, గుడికందుల రాజు, మాడుగుల నరేందర్, అంబాల చక్రపాణి, ఎదులాపురం మొగిలి, సంపత్,దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై కలెక్టర్లకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన సీఎం ధాన్యం తరలింపులో జాప్యమా



హైదరాబాద్ అక్షరం ప్రతినిధి మే 12

రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని, రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా మిషన్ మోడ్‌లో సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.

ధాన్యం సేకరణలో జాప్యం జరిగితే జిల్లా కలెక్టర్లనే బాధ్యులను చేస్తామని, అవసరమైతే చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, హమాలీల కొరత ఉండకూడదని, ధాన్యం లోడింగ్‌కు లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రవాణా శాఖను ఆదేశించారు. లారీల కొరత ఉంటే స్థానికంగా ట్రాక్టర్లను వినియోగించుకోవాలని సూచించారు.వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### అకాల వర్షాల నుంచి రక్షణకు ప్రత్యేక వ్యవస్థ

అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు.

ప్రతీ ఐకెపి సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతీ రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు.

### రైతులకు రశీదు అందేలా

ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# 43 కేజీల తూకానికి నిరసనగా చొప్పదండి మండలం రుక్మాపూర్ లో రైతుల రాస్తారోకో



చొప్పదండి /కరీంనగర్, మే 12 (అక్షరం న్యూస్ )

ప్రభుత్వం ఎన్ని హామీలు ఇస్తున్నప్పటికీ మిల్లర్లు మళ్ళీ 43 కేజీల తూకం వేస్తూ తరుగు తీస్తున్నారని ఆరోపిస్తూ చొప్పదండి మండలం రుక్మాపూర్ వద్ద రాష్ట్ర రహదారిపై రుక్మాపూర్ గ్రామ రైతులు గంటసేపు రాస్తారోకో నిర్వహించారు.రుక్మాపూర్ గ్రామానికి చెందిన రైతులు 200 మందికి పైగా రాష్ట్ర రహదారిపై గంటసేపు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మరి ధాన్యం కొనుగోలులో జరుగు దోపిడీ నివారించాలని నిరసన తెలియజేశారు. స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఈ విద్యార్థులకు పోటీ పరీక్షలు ఉన్నందున వాహనాలను వెళ్ళని ఇవ్వాలని రైతులను అభ్యర్థించి నచ్చ చెప్పి వాహనాలను పునః ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దొంతి సారపు సంపత్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్ని హామీలు ఇస్తున్నప్పటికీ మిల్లర్లు వినకుండా 43 కేజీలు తూకం వేస్తేనే ధాన్యం తీసుకుంటామని లేకుంటే తీసుకోమని తెగేసి చెబుతున్నారని సదరు రైస్ మిల్లర్ల పై వెంటనే చర్య తీసుకుని తరుగుదొపిడిని అరికట్టాలని అదేవిధంగా నాణ్యమైన వడ్లను ఏ కేటగిరీలో కాకుండా బి కేటగిరీలో కొనుగోలు చేస్తూ క్వింటాలకు 20 రూపాయలు తక్కువ ధర చెల్లిస్తున్నప్పటికీ స్థానిక శాసనసభ్యులుగాని ప్రభుత్వ అధికారులు గానీ ప్రశ్నించడం లేదని వడ్లను ఏ కేటగిరి లోన్ కొనుగోలు చేయాలనితరుగుదోపిడి నివారించాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులను శాంతింప చేశారు.

# ధనుర్బాణ ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతుల ప్రత్యేక పూజలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు, వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారితో కలిసి హనుమాన్ జంక్షన్ గుట్టపై వెలసిన ప్రసిద్ధ ధనుర్బాణ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా ఎమ్మెల్యే దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సారంగపల్లిలో పోలీసుల కార్డన్ సెర్చ్

•-సరైన ధృవ పత్రాలు లేని 35 వెహికల్స్ సీజ్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/మే 12/ అక్షరం న్యూస్ –:

మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలో మందమర్రి పోలీసులు సాయంత్రం ఆకస్మిక కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి, ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు మరియు వీధుల్లో పోలీసులు నాకాబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. బైకులు, ఆటోలను ఆపి వాటికి సంబంధించిన ఆర్.సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని, నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని 35 మోటార్ సైకిళు మరియు ఆటోలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఈ సందర్భంగా హెచ్చరించారు.తనిఖీల అనంతరం నిర్వహించిన సదస్సులో ఇతర అధికారులు ప్రజలకు సైబర్ నేరాల ముప్పు గురించి కింది విధంగా వివరించారు. మీకు లాటరీ తగిలిందని లేదా మీ బ్యాంక్ ఖాతా బ్లాక్ అయ్యిందని వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి ఓటీపీ లేదా వ్యక్తిగత వివరాలు ఎవరికీ చెప్పవద్దన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వచ్చే తెలియని లింకులను క్లిక్ చేయవద్దు. అవి మీ ఫోన్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవేళ పొరపాటున సైబర్ మోసానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు లేదా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే 100 కి డయల్ చేయాలని కోరారు. నేరస్తులను గుర్తించడంలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్స రమేష్, పట్టణ ఎస్.ఐ గోపతి నరేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.సాయంత్రం వేళ నిర్వహించిన ఈ తనిఖీలతో గ్రామస్తులు పోలీసుల పనితీరును అభినందించారు.

## ఘనంగా మాజీ జెడ్పిటిసి గంటరాములు.జన్మదిన వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి మే 12(అక్షరం న్యూస్

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో తాజా .మాజీ జెడ్పిటిసి జన హృదయ నేత ఓటమి ఎరగని వీరుడు అయినా గంట రాములు యాదవ్ 49వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా హరిపురం సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు ఆధ్వర్యంలో ఓదెల మల్లికార్జున స్వామికి గంట రాములు యాదవ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండి ఓదెల మండల ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని స్వామికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురుకి స్వీట్ పంపించేశారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంట రాములు యాదవ్ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓదెల మండలంలోని అనేక పర్యాయాలుగా. ప్రజా జీవితంలో ఉంటూ ప్రతి ఒక్కరికి అండదండగా ఉండే వ్యక్తి ఏ సమస్య వచ్చిన ఫోన్ చేయగానే నేనున్న తమ్ముడు అని వెన్ను తట్టి నిలిచిన జననేత గంట రాములు యాదవ్ అని అన్నారు. తప్పకుండా మళ్లీ రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం జరుగుతుందని అన్నారు సందర్భంగా హరిపురం.. గోపరపల్లి గ్రామంలో సర్పంచి రవి ఆధ్వర్యంలో అన్న పుట్టినరోజు సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లు పంచడం జరిగిందని అన్నారు

ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ నామీద

అభిమానంతో ఈ పుట్టినరోజు వేడుకలను ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అంటూ. గత 20 సంవత్సరాలుగా సర్పంచిగా ఎంపీపీగా రెండు పర్యాయలు జెడ్పిటిసి గా మండల ప్రజలు నన్ను ఎంతో ఆదరించి అవకాశం కల్పించారని సర్పంచ్ తో ఓదెల మండలంలో రాజకీయ జీవితం మొదలు పెట్టానని ఇప్పటివరకు ప్రజాదరణ అలాగే ఉందని. మీ అందరి అభిమానం ప్రజల యొక్క కోరిక మేరకు మళ్ళీ అవకాశం వస్తే తప్పకుండా స్వీకరిస్తానని అన్నారు కార్యక్రమంలో పరిపురం సర్పంచ్ గ్యారవెన విజయ నాగరాజు యాదవ్ చానకొండ సర్పంచ్ జీల రాజు యాదవ్. అబిడిపల్లి మాజీ సర్పంచ్ . ఓజ్జాశ్రీనివాస్ యాదవ్ రేగుల తిరుపతి దాసరి కుమార్ రాకేష్ కాశనేని నరేష్ తుమ్మల లక్ష్మయ్య బేరం అనిల్ మహేందర్. వంగ శ్రీనివాస్ వేల్పుల ఐలయ్యతో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఘన సన్మానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం సాయంత్రం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.ార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం పొందిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## రేప్ కేసులో నేరస్థునికి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష వేధించిన జడ్జి



ఓదెల /పెద్దపల్లి మే12(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో అమ్మాయిని బలవంతంగా రేప్ చేసిన కేసులో పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష 7000 రూపాయలు జరిమానా విధించిన పెద్దపల్లి ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి సునీత వివరాల్లోకి వెళ్తే ఓదెల గ్రామానికి చెందిన మాచర్ల రాయమల్లు తండ్రి పోషాలు కుల ఎస్ సీ 23.04.2024. రోజు ఉదయం ఫిర్యాదు దారురాలు. కూతురు ఇంటి దగ్గరే ఉంచు ఉపాధి హామీ కూలీ కి వెళ్లడంతో ఒంటరిగా ఉన్న అమ్మాయిని చూసి బలవంతంగా రేప్ చేశారని బాధితురాలు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జి అశోక్ రెడ్డి సిఐ సుబ్బారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నేరస్థుని. అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడికి పంపించారు తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి సిటీ దాఖలు చేశారు దానికి పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్టు జడ్జి సునీత. నేరం రుజువు అయినందున నేరాస్తునికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష 7వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు ఈ కేసు పెద్దపల్లి టిసిపి భూక్య రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ పర్యవేక్షణలో సాక్షలను ప్రవేశ పెట్టారు సుల్తానాబాద్ సి ఐ పొన్నమనేని రంజిత్ రావు పోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ కోర్టు కానిస్టేబుల్ పి శ్రీనివాస్ . రాజు యాదవ్ కోటేశ్వరరావు లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అభినందించారు

## రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 12 :

ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయాలని ప్రజలలో గుర్తింపు వస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం జిల్లాలోనిలింగాల ఘనపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి –షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండలానికి సంబంధించిన 51మంది కళ్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ లబ్ధిదారులకు 51లక్షల 05వేల 916రూపాయల విలువగల చెక్కులను మరియు 18మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 6లక్షల 84వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వ పథకాల అమలులో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న రెండు నెలలో చెక్కులు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని త్వరితగతిన తల్లిదండ్రులు అందించేందుకు గ్రామాలలో పెళ్లి జరిగిన నెల రోజులలోపు దరఖాస్తు చేసుకునే విధంగా సర్పంచ్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. కళ్యాణ లక్ష్మి పథకం విప్లవాత్మక పథకం అని కొనియాడారు. ఆడపిల్ల తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని లక్షా 116రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో గోపీరామ్, తహసీల్దార్, ఎంపిడివో, మార్కెట్ వైస్ చైర్మన్ శివ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు



అమరేందర్ఓదెల/ పెద్దపల్లి మే 12(అక్షరం న్యూస్ )

ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు మొదలుకానున్నాయి. ఓదెల ,శ్రీరాంపూర్ మండలాలకు చెందిన ఆరు కళాశాలల విద్యార్థులు ఈ సెంటర్లోనే పరీక్షలు రాయవలసి ఉంటుందని ఓదెల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ ,శ్రీరాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్ ,కేజీబీవీ ల విద్యార్థులు ఈ సెంటర్లోనే పరీక్షలు రాయవలసి ఉంటుంది. ఈ పరీక్షలు 13 వ తారీకు నుండి మొదలై 20వ తారీకు వరకు ఉదయము , మధ్యాహ్నము రెండు పూటలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ , చీఫ్ సూపరింటెండెంట్ చకిలం అమరేందర్ తెలియజేశారు. 20వ తారీకు నాడు కేవలం ఒకేషనల్ విద్యార్థులకు మాత్రమే పరీక్ష ఉంటుంది. ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ,ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నము 2.30 నుండి 5:30 వరకు పరీక్షలు నిర్వహించబడును. ఆయా విద్యార్థులు తమ హాల్ టికెట్లలో ఉన్న తేదీల ప్రకారం పరీక్షలకు హాజరు కావలసి ఉంటుంది. కళాశాలలో పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశారు ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షకు సిద్ధమై అరగంట ముందుగానే సెంటర్ కు రావలసిందిగా చీఫ్ సూపరింటెండెంట్ కోరారు.

## ఎగిరే పావురమా అనే పాటను ఆవిష్కరించిన ఎస్సై దికొండా రమేష్






ఓదెల /పెద్దపల్లి మే 12(అక్షరం న్యూస్)

ఓదెల మండలం గుంపుల గ్రామంలో కర్రు సుదర్శన్ రచించిన "ఎగిరే పావురమా" అనే సామాజిక సందేశాత్మక పాటను పోత్కపల్లి ఎస్ఐ రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ పాటను ప్రముఖ గాయకుడు గర్జన ఆలపించగా, విల్సన్ సంగీతాన్ని అందించారు. సమాజంలో పెరుగుతున్న కుల వివక్ష, అక్రమ సంబంధాల కారణంగా జరుగుతున్న హత్యలు, యువత చెడు మార్గంలో నడవడం, కుట్రలతో ప్రపంచ యుద్ధ పరిస్థితులు వంటి అనేక సమకాలీన అంశాలను ఈ పాటలో ప్రతిబింబించారు. శాంతి, మానవత్వం మరియు ప్రేమకు ప్రతీకగా పావురాన్ని దూతగా తీసుకొని సమాజానికి బలమైన సందేశాన్ని రచయిత కర్రు సుదర్శన్ అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ సమాజంలో చైతన్యం కలిగించే ఇలాంటి పాటలు మరింత రావాలని కోరారు. గ్రామ సర్పంచ్ సమ్మక్కతో కలిసి రచయిత సుదర్శన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంకా మంచి సామాజిక అవగాహన కలిగించే పాటలు రాయాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాకేష్ వర్మ, జీపీఓ సదయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు




సూర్యాపేట మే 12 (అక్షరం

న్యూస్)సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని

విద్యా నగర్ లో గల శ్రీరామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామివారికి మహా పంచామృత అభిషేకం, అలంకరణ సేవ నిర్వహించారు. స్వామివారికి నాగవెల్లి దళార్చన, పుష్పార్చన నిర్వహించారు.స్వామి వారుకి ప్రీతికరమైన వడపప్పు, బెల్లం పానకం, వడలు నైవేద్యంతో పాటు 16 రకాల ప్రసాదాలను సమర్పించి భక్తులకు వితరణ చేశారు. సాయంత్రం దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, అనంతుల యుగేందర్, సందీప్, సత్యనారాయణ, డైమండ్ జ్యువెలరీస్ పోలిశెట్టి శ్రీనివాస్, సూర్యాపేట హాస్పటల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, రక్ష హాస్పిటల్ పాపిరెడ్డి, తీగల ఉపేందర్, ప్రతిభ జూనియర్ కళాశాల కె.సత్యంబాబు, కె.వెంకటరెడ్డి, తెడ్ల ప్రభాకర్, చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో ఆవు మృతి

జనగామజిల్లా,జఫర్ గడ్, మే12,అక్షరంన్యూస్: ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని సూరారం గ్రామంలో చోటు చేసుకుంది. సూరారం గ్రామానికి చెందిన నక్క సంపత్ తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న విద్యుత్ సర్వీసు వైరు తగిలి ఆవు మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఆవుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాను.ఈ నేపథ్యంలో మేత మేస్తూ కరెంట్ షాక్ తో మృతి చెందింది.ఈ ఆవు విలువ రూ.80 వేల వరకు ఉంటుందని తెలిపారు.ఈ విషయంపై విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం చేయగలరని కోరారు.



## హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి .. కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట మే 12 (అక్షరం న్యూస్)

హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం శాంతినగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా కొత్త పవన్ ఆధ్వర్యంలో వారు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎలుగూరు ఇందిరా వీరయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పిండగ విజయ్ కుమార్, వెన్న ఉపేందర్, అంతటి పాపయ్య, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బంధం విష్ణు నాని, పట్టణ కాంగ్రెస్ నాయకులు కసిమల్లా అనుదీప్, దోమల ప్రదీప్, మగిడిమర్రి నవీన్, నామ మోహన్, షేక్ రహీం, నర్సింగ్ కిరణ్, కోడి కిరణ్, అనంతుల నవీన్, షేక్ గౌస్ పాషా, పిల్లల నాగరాజు, రాచకొండ శివమణి, అర్చకులు వినోద్ శర్మ, నాగయ్య శాస్త్రి, కొత్త రామ నరసయ్య, ఆండాలు, భార్గవి, బిక్కుమల్ల పుష్పవతి, రాఘవేంద్ర, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి



సూర్యాపేట మే 12 (అక్షరం న్యూస్)

సూర్యాపేట: ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్

చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం ప్రజల్లో భక్తి, ధైర్యం, సేవాభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, దేవాలయ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ఈవో లక్ష్మణరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలగాని బాలు గౌడ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్ నాయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి,మద్దెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మిక సమస్యలపై కీలక నిర్ణయాలు

•డైరెక్టర్ పర్సనల్ తో ఏఐటీయూసీ సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులతో డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్మికుల పెండింగ్ సమస్యలపై యాజమాన్యం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

ఒక నెలలోపు వైద్య మండలి ఏర్పాటు, 337 మందికి పైగా ఆధారితులకు ఉద్యోగాలు, వైద్య బిల్లుల పరిష్కారం, ఖాళీలు ఉన్నచోట బదిలీలు చేపట్టడం, ఓవర్‌మన్‌ల పెండింగ్ పదోన్నతులు మంజూరు చేయడం వంటి అంశాలపై హామీలు ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో పనికి అనర్హులైన కార్మికులకు తగిన ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రిటైర్డ్ కార్మికులకు నిలిపివేసిన లాభాల వాటా, దీపావళి బోనస్, పీఎల్ఆర్ చెల్లింపులకు అంగీకరించిన యాజమాన్యం, గోల్డెన్ హ్యాండ్‌షేక్ లేదా స్వచ్ఛంద పదవీ విరమణ పథకం అమలు చేయబోమని స్పష్టం చేసింది. సాధారణ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికులపై వేతన కోతలు నిలిపివేస్తామని పేర్కొంది. మిగిలిన సమస్యలను త్వరలో సీఎండీ, డైరెక్టర్ (పర్సనల్) స్థాయిలో జరిగే నిర్మాణ సమావేశంలో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరీమి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో భద్రతా చర్యలు కట్టుదిట్టం





- అన్ని షాపులకు సీసీ కెమెరాలు తప్పనిసరి.
- నోటీసులు జారీ చేసిన ఎస్సై అఖిల

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రజల భద్రత, వ్యాపార సంస్థల రక్షణ మరియు నేర నియంత్రణ లక్ష్యంగా పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పట్టణ పరిధిలో ఉన్న అన్ని షాపులు, వాణిజ్య సముదాయాలు, బంగారు దుకాణాలు, మెడికల్ షాపులు, ఫైనాన్స్ కార్యాలయాలు, హోటళ్లు, గోదాములు, మొబైల్ షాపులు, ఎలక్ట్రానిక్ దుకాణాలు తదితర వ్యాపార సంస్థల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు ే యాలని అశ్వారావుపేట ఎస్సై అఖిల ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు వ్యాపార సంస్థల యజమానులకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక నోటీసులు అందజేస్తూ త్వరితగతిన కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న దొంగతనాలు, చైన్‌స్నాచింగ్ ఘటనలు, రాత్రి వేళల్లో అనుమానాస్పద కదలికలు, ట్రాఫిక్ సమస్యలు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్సై అఖిల తెలిపారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల కీలక పాత్ర

సీసీ కెమెరాలు కేవలం భద్రతకే కాకుండా నేరాల నివారణలో కూడా అత్యంత కీలకమని పోలీసులు పేర్కొన్నారు. చిన్నచిన్న దొంగతనాల నుంచి పెద్ద నేరాల వరకు సీసీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో దుకాణాల వద్ద జరిగే చోరీలు, వాహనాల దొంగతనాలు, గొడవలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం వంటి ఘటనలను గుర్తించడంలో కెమెరాలు సహాయపడతాయని వెల్లడించారు.

పట్టణంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ పరిసరాలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకులు, ఏటీఎంలు ఉన్న ప్రాంతాల్లో మరింత నిఘా అవసరమని పోలీసులు అభిప్రాయపడ్డారు. వ్యాపారులు తమ షాపుల ముందు భాగం, లోపలి ప్రాంతం, నగదు లావాదేవీలు జరిగే ప్రదేశాలు స్పష్టంగా కనిపించేలా నాణ్యమైన కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

30 రోజుల రికార్డింగ్ తప్పనిసరి

కెమెరాలు ఏర్పాటు చేయడమే కాకుండా కనీసం 30 రోజులపాటు వీడియో రికార్డింగ్ భద్రపరిచే విధంగా డీవీఆర్ లేదా స్టోరేజ్ వ్యవస్థ ఉండాలని ఎస్సై అఖిల స్పష్టం చేశారు. అవసరమైన సమయంలో పోలీసులు అడిగిన వెంటనే ఫుటేజ్ అందించేలా యజమానులు సహకరించాలని కోరారు.

కొన్ని వ్యాపార సంస్థలు కెమెరాలు అమర్చినా

అవి పనిచేయని పరిస్థితులు కనిపిస్తున్నాయని, అలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా కెమెరాల నిర్వహణపై కూడా దృష్టి పెట్టాలని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయం వచ్చినా రికార్డింగ్ కొనసాగేందుకు బ్యాకప్ సదుపాయాలు

ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ప్రజల సహకారం అవసరం

అశ్వారావుపేట పట్టణాన్ని నేర రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపారులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై అఖిల విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, రాత్రివేళల్లో అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# బక్రీద్ నేపథ్యంలో అంతర్రాష్ట్ర పోలీస్ సమన్వయ సమావేశం




పశువుల అక్రమ రవాణా,అక్రమ ధాన్యం(వడ్లు) రవాణా,మావోయిస్టు కార్యకలాపాలపై నిరంతర సమాచార మార్పిడి,సరిహద్దు భద్రతపై మహారాష్ట్ర అధికారులతో కీలక చర్చలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ,ఆవుల అక్రమ రవాణా నివారణ,సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయడం లక్ష్యంగా ఈరోజు జైపూర్ పోలీస్ స్టేషన్‌లో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మహారాష్ట్ర,కొమురం భీమ్ ఆసిఫాబాద్ సరిహద్దు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా బక్రీద్ పండుగ సమయంలో ఆవుల అక్రమ రవాణా, మతపరమైన ఉద్రిక్తతలు,నేర సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి అక్రమ కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ -- మహారాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అక్రమంగా పశువుల రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, మహారాష్ట్ర వైపు నుంచి జరిగే పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అన్ని చెక్‌పోస్టులు, నాకాబందీలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో నిర్వహించే పశువుల మార్కెట్లను తాత్కాలికంగా మూసివేయడంతో పాటు,అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. అదే విధంగా అక్రమ పశువుల రవాణాకు సహకరిస్తున్న ప్రభావశీల వ్యక్తులు, మద్దతుదారులపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల రవాణాదారుల కార్యకలాపాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహారాష్ట్ర వైపు నుంచి అక్రమ ధాన్యం (వడ్లు) రవాణా జరగకుండా వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలతో సమన్వయం చేసుకుని తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి రైతులను అప్రమత్తం చేయాలని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు కార్యకలాపాలపై నిరంతర సమాచార మార్పిడి కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సమావేశంలో చర్చించారు. నాకాబందీలు నిర్వహించే సమయంలో సంబంధిత సరిహద్దు పోలీస్ స్టేషన్లకు ముందస్తు సమాచారం అందించాలని నిర్ణయించారు.

తెలంగాణ -- మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పరస్పర సమాచార మార్పిడి, సమన్వయ చర్యలను మరింత బలోపేతం చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ,ప్రజలు శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవడానికి పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్,సిరోంచా ఎస్‌డీపీవో సందేశ్ నాయక్,జైపూర్ సర్కిల్ సీఐ కె. నవీన్ కుమార్,శ్రీరాంపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అశోక్,చెన్నూర్ రూరల్ సీఐ ఆర్. కృష్ణ, లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, తాండూర్ సర్కిల్ సీఐ దేవయ్య,కాగజ్‌నగర్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన సీఐ సంజయ్, కౌటాల సీఐ సంతోష్, జైపూర్ ఎస్ఐ ఎల్. భూమేష్,భీమారం ఎస్ఐ ఎ.రాజేందర్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడలో హనుమాన్ జయంతి వేడుకలు గౌడ సంఘం నేతృత్వంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు హాజరై గౌడ సంఘం నాయకులతో కలిసి సర్పంచ్ మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 3 వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. తొలుత ఆంజనేయస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తల్లాడ పట్టణంలో హనుమాన్ ఊరేగింపు డప్పు వాయిద్యాలతో, డీజే సాంగ్స్ లతో,కోలాట నృత్యాలతో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం తల్లాడ మండల అధ్యక్షులు రమేష్, నాయకులు గుండ్ల నాగయ్య, మొక్క బసవయ్య, బొడ్డు శ్రీనివాసరావు, బొడ్డుసత్యం, సైదులు ,మహిళలు యువతి, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడబిడ్డ ముఖంలో సొంతింటి సంతోషం

●ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం ..
●టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

చుంచుపల్లి : భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం పెనగడప ములుగుగూడెంలో ముద్దంగుల సరోజ -గురుమూర్తి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి పట్టు వస్త్రాలు పెట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో త్వరలోనే అర్హులైన పేదలకు మరో విడత ఇందిరమ్మ ఇళ్ళు అందేలా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పెనగడప ఉపసర్పంచ్ పఠాన్ గోరేబాబు, రాంపురం సర్పంచ్ భర్త బాలు నాయక్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండీ కరీంపాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకిరెడ్డి వెంకన్న, అచ్చా నాగరాజు, హరిసింగ్, పేపర్ల దుర్గా, ముద్దంగుల శ్రీను, నజీర్,కృష్ణ, శివ వెంకటదుర్గా బంధుమిత్రులు పాల్గొన్నారు

# టి దుకాణాలలో స్మోకింగ్ జోన్లను ఎత్తివేయండి

● ఎస్.ఐ. చంద్రకుమార్.



సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా, మే 12 , అక్షరం న్యూస్

టీ షాపులలో సిగరెట్లు తాగడానికి ప్రత్యేకంగా గదులను కేటాయించవద్దని ఎస్సై చంద్రకుమార్ టి షాపుల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పలు టీ షాపులలో స్మోకింగ్ జోన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. . యువత చెడు మార్గాలకు దారి తీసే విధంగా సిగరెట్లు పీలుస్తున్నారని తద్వారా యువత ఆరోగ్యం చెడిపోతుందని మత్తుకు బానిసలై చెడు మార్గాలకు దారి తీసే స్మోకింగ్ రూమ్ లను ఎత్తివేయాలని ఆదేశించారు. ఇకనుండి తరచూ దాడులు నిర్వహిస్తామని ఎట్టి పరిస్థితుల్లో సపరేట్ గదులు ఏర్పాటు చేసి సిగరెట్లు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం సిగరెట్లు పీల్చుతున్న యువతకు కౌన్సెలింగ్ నిర్వహించారు. యువత చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలే తప్ప ఇలాంటి సిగరెట్ , మత్తు పదార్థాలు ఇతర వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టిపిసి లో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి పారిశ్రామిక ప్రాంతంలోని పలు దేవాలయాలలో మంగళవారం ఉదయం నుండి హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎన్ టి పి సి పెర్మనెంట్ హౌస్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ వేద పండితులు రుద్రపట్ల శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకం హోమం తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. టిటిఎస్ కాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆలయ పూజారి గోపయ్య గారితో పాటు పలువురు ఆలయ పూజలు పాల్గొని ఆంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ 108 అంశాలతో అభిషేకం మహా హారతి నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రంగారావు సత్యనారాయణ రావు తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు మేడిపల్లి రోడ్ లోని చిలకలయ్య గుడి పీకే రామయ్య కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయం గౌతమి నగర్ కాలనీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించగా వేలాదిమంది భక్తులతో పారిశ్రామిక ప్రాంతం జై హనుమాన్ నినాదాలతో మార్మోగింది



# ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్






●నకిలీ విత్తనాలు, ఎరువుల నియంత్రణకు శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ..
●ఏఈవోలు క్షేత్ర స్థాయిలో వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి..
●పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి..
●ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు
●వ్యవసాయ, ఉద్యానవన శాఖలు కలిసి పనిచేయాలి..
●నకిలీ విత్తనాలపై సమాచారం కోసం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి..
●వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

ఖరీఫ్ సాగు సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, సీడ్ కార్పొరేషన్, పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు.

రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన గోదాములు, సీడ్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి మోసాలను అరికట్టేందుకు రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు వేదిక సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) పాల్గొని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు చేపట్టిన చర్యల అనంతరం క్రమం తప్పకుండా మీడియా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలపై సమాచారం అందించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులను అప్రమత్తం చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతు రిజిస్ట్రీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి ఏఈవో రోజుకు 20 రైతు రిజిస్ట్రీలు, ప్రతి ఎంఏవో 30 రైతు రిజిస్ట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సాగు ప్రారంభానికి ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతు రిజిస్ట్రీ ఆధారంగానే అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా నిర్వహించబడుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, వ్యవసాయ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి టిటిఎస్ భక్తాంజనేయ స్వామి ఆలయములో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి టిటిఎస్ టౌన్‌షిప్‌లోని భక్తాంజనేయ స్వామి ఆలయం హనుమాన్ జయంతి సందర్భంగా భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. మంగళవారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, “జై అంజన్న.. జై హనుమాన్” నినాదాలతో ఆలయం మారుమోగింది.హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు గోపీనాథ్ స్వామి, పవన్ స్వామి, ఆచార్య అనిరుద్ వేద మంత్రోత్సవాల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు, పాలాభిషేకం, పుష్పాభిషేకం, అర్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారు భక్తులకు కనువిందు చేశారు. స్వామివారి దర్శనం కోసం మహిళలు, యువత, చిన్నారులు సహా పెద్ద సంఖ్యలో భక్తులు భారీగా తరలివచ్చారు.అభిషేకాల అనంతరం అర్చకులు మహామంగళహారతి నిర్వహించగా భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఆలయం అంతటా భక్తి గీతాలు, సుందరకాండ పారాయణం, హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతిని భక్తుల సహకారంతో వేడుకలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు హనుమాన్ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాస్, వేణు మలాని ఆధ్వర్యంలో 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాల్ని నిర్వహించారు. మొత్తం కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికత నడుమ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నార్నేని రంగారావు, బండారి శ్రీనివాస్, బోయినపల్లి లక్ష్మణరావు, దాసి సురేందర్, లింగారెడ్డి, ముఖేష్ అగర్వాల్, బొర్ర నరసయ్య, కె ఎస్ ఎన్ రావు, సత్యనారాయణ రావు, ప్రభాకర్ రావు, సిహెచ్ కిషన్ రావు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భగవద్గీత పారాయణంలో గోల్డ్ మెడల్ ప్రశంస పత్రం అందుకున్న మిట్టపల్లి మంజుల



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే వైరా 12 (అక్షరం న్యూస్ )

వైరా కోదండ రామాలయం మాజీ చైర్మెన్ మిట్టపల్లి క్లాత్ షోరూం అధినేత మిట్టపల్లి శ్రీ నివాసరావు, సతీమణి మిట్టపల్లి మంజుల ఏప్రిల్ 2026 మైసూర్ లో జరిగిన దత్తపీఠం వారి భగవద్గీత పారాయణం700 కంఠస్థ శ్లోకాలలో గోల్డ్ మెడల్ సాధించింది. మంగళవారం మైసూర్లో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమం వారు నిర్వహించిన భగవద్గీత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన మిట్టపల్లి మంజులకు ప్రశంస పత్రం మరియు మెడల్ అందజేశారు.గోల్డ్ మెడల్ సర్టిఫికెట్ అందుకోటం పట్ల 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత రాయపూడి రజని రంగా వాసవి మిట్టపల్లి సుధ రాయల అన్నపూర్ణ నూకల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి రాయల రోజా సుగ్గల మాధవి కోదు మూరి భాగ్యలక్ష్మి గజ్జలమణీ రాయపూడి ఉష తదితరులు అభినందనలు తెలిపారు.

# తెలంగాణలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ కే అధికారం

●బిజెపి అధికారంలోకి రాదు..

●పీసీసీ జనరల్ సెక్రెటరీ కట్ల రంగారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 వైరా ( అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్దే అధికారం అని పిసిసి జనరల్ సెక్రెటరీ కట్ల రంగారావు అన్నారు. బుధవారం వైరాలో కట్ల రంగారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలు కంటున్నారు తెలంగాణలో ఎప్పటికీ బిజెపి అధికారంలోకి రాదు అని అన్నారు, హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో నరేంద్ర మోడీ తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అనానడం కలలో కనడమే అని అన్నారు ,ఎన్ని మాటలు చెప్పినా మాయలు చేసిన తెలంగాణ ప్రజలు బిజెపిని నమ్మరు ,మరో పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని కట్ల రంగారావు తెలిపారు ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజాపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు , కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్వచ్ఛమైన పాలనని అది ప్రజలు కోరుకునే ప్రభుత్వమని కట్ల రంగారావు తెలిపారు . తెలంగాణ ప్రజలు ఎప్పుడు బిజెపిని నమ్మరు అధికారంలోకి రానివ్వరు అని ఆయన తెలిపారు.

# రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రతి రైతుకు పూర్తి అవగాహన కల్పించి రీ సర్వే చేయాలి..
- ప్రభుత్వ భూములు, రహదారులు, ప్రజా స్థలాల వివరాలు కోఆర్డినేట్లతో నమోదు చేయాలి..
- రోజుకు ప్రతి బృందం 50 నుండి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలి..
- సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ సమాంతరంగా కొనసాగాలి..
- తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో చేస్తున్న రీ సర్వే అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం పరిశీలించి రీ సర్వే నిర్వహిస్తున్న అధికారులను కలిసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి కాకరవాయి గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని, భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల నవీకరణ లక్ష్యంగా రీ సర్వే చేపట్టి, భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు చెప్పారు. రైతు వేదికను కేంద్రంగా చేసుకుని అక్కడే కంప్యూటర్ ఏర్పాటు చేసి భూ వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో రీ సర్వే నిర్వహణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో ఒక సర్వేయర్, జీపీవోలు ఉంటారని చెప్పారు. రీ సర్వే ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, జీవో ప్రకారం విధి విధానాలు అమలు చేయాలని ఆదేశించారు. మొదట ఫారం-6 ఇవ్వాలని, అనంతరం 15 రోజుల గడువు పాటించిన తరువాతే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి ప్రక్రియను గుర్తించి అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం ఎస్ఓపీ సిద్ధం చేసుకుని దశలవారీ విధానాన్ని ఖచ్చితంగా అనుసరించాలని తెలిపారు.

గ్రామంలోని అన్ని రహదారులు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సంస్థల భూముల వివరాలను కోఆర్డినేట్లతో సహా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా పంచనామా చేసి నమోదు చేయాలని సూచించారు.

లిప్రతి బృందం రోజుకు 50 నుంచి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలని, ఐదు బృందాలు కలిసి రోజుకు సుమారు 250 నుంచి 300 ఎకరాల వరకు సర్వే నిర్వహించాలని కలెక్టర్ లక్ష్యాలను నిర్దేశించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకే బృందాలు క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, పూర్తి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజూ సర్వే నివేదికలు సమర్పించాలని, సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ ప్రక్రియ సమాంతరంగా కొనసాగాలని తెలిపారు. ఈ గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రీ సర్వే ద్వారా ఎవరూ తమ భూమి విస్తీర్ణాన్ని కోల్పోరని స్పష్టం చేశారు. ప్రస్తుతం గ్రామంలో సర్వే నంబర్ల విషయంలో ఉన్న గందరగోళం పూర్తిగా తొలగిపోతుందని, అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే విజయవంతంగా నిర్వహించాలంటే గ్రామ సభలు నిర్వహించడం తప్పనిసరి అని చెప్పారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలందరినీ గ్రామ సభకు ఆహ్వానించాలని సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో రీ సర్వే సమయంలో వివిధ సమస్యలు వచ్చే అవకాశముందని, అందుకే ఆర్డీఓ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కమిటీకి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, కమిటీ ఆమోదించిన తరువాత మాత్రమే సర్వే ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి వివాదాలకు దిగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చింతోజు నాగేశ్వరరావు

- సీతా దంపతుల వివాహ వేడుకలు..
- పలు సేవా కార్యక్రమాలు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 వైరా (అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వైరాలోని సాయిబాబా మందిరంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు సీతా దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు క్లబ్ సభ్యులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి గోశాలకు క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో వరిగడ్డిని నాలుగు ఫ్యాన్ లను వాటర్ పైపును మరియు పట్టాను పదివేల రూపాయలతో ఆయన అందించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ సేవే మార్గం ప్రేమే లక్ష్యంగా లయన్స్ సభ్యులందరూ అంకితభావంతో పని చేయడం గర్వకారణమని అన్నారు. ప్రతి లయన్స్ సభ్యులు సేవే పరమావధిగా సమాజంలో కార్యక్రమాలు నిర్వహించి మననలు పొందాలని సూచించారు. అనంతరం చింతోజు నాగేశ్వరరావు సీతా దంపతులు కేక్ కటింగ్ చేసారు. అనంతరం క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ (డిజి)మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు కన్యదారి అనుమాయమ్మ తిరుపతి శ్రీనివాసరావు మాదినేని గంగవరపు కిషన్ రాయి దుర్గాప్రసాద్ కొల్లా రాంబాబు మరికంటి రాంగోపాల్ అబ్బూరి రమేష్ కొమిరిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా లో ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 /వైరా (అక్షరం న్యూస్)

హనుమాన్ జన్మ దినోత్సవం సందర్భంగా వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద ఉన్న దక్షిణముఖ దాసాంజనేయ స్వామి దేవాలయాన్ని వైరాపుర ప్రముఖులు మున్సిపల్ టౌన్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కుమార్ ,న్యూ లీటిల్ ఫ్లవర్స్ ,

వైరా, కరస్పాండెంట్ పోతినేని భూమేష్ చౌదరి దంపతులు వాణి వివేకానంద విద్యాలయ సంస్థల అధినేతలు చుండూరి కోటేశ్వరరావు దంపతులు ,వైరా 12వ వార్డు కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యురాలు శ్రీమతి మాదినేని సునీత మరియు పలువురు భక్తులు సందర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దక్షిణ ముఖ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు తాటిముక్కల ఆదిత్య అనంతరామ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా అభిషేకాలు అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సలహాదారులు చింతనిప్పు వెంకటయ్య పెద్దిరెడ్డి రామకృష్ణ , ఊరుకొండ వెంకటేశ్వరరావు, ఆలయ కమిటి చైర్మన్ చావా శ్రీనివాస రావు , మరియు ఆలయ కమిటీ సభ్యులు పాపినేని రమేష్ , పెద్దప్రోలు లక్ష్మయ్య , శ్రీ చెరుకూరి శ్రీనివాస రావు , ఎరమల శ్రీనివాస రెడ్డి , జాలాది కోటేశ్వరరావు , జాలాది తిరుపతిరావు ఆళ్ళ సత్యం ,మిట్టపల్లి కిరణ్ కుమార్ , కొత్తూరి వెంకటరమణ, మేకా నాగేశ్వర రావు, దరిపల్లి మధు , శ్రీహరి రమేష్ చౌదరి , గ్రంధి విశ్వేశ్వర రావు , పూరుకొండ శ్రీనివాస రావు , శ్రీమతి రాయల అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు..

# వేసవిలో కిడ్నీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే.. ఈ సూచనలు పాటించాలి..

గతేడాది కన్నా 2026లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలతో వేసవి ఉండబోతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సాధారణంగా ఈ సమయంలో ప్రజలు చల్లగా ఉండటం, నీళ్లు ఎక్కువగా తాగడం గురించి మాత్రమే ఆలోచిస్తారు. అయితే శరీరంలో, ముఖ్యంగా కిడ్నీలలో, కనిపించని ఆరోగ్య సంక్షోభం మెల్లగా పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. అంతర్జాతీయ నెఫ్రాలజీ సంఘం గణాంకాల ప్రకారం, 2023లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 788 మిలియన్ మందికి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ఉన్నట్లు అంచనా. భారత్‌లోనే 138 మిలియన్ మంది దీనితో బాధపడుతున్నారు. వేడి తీవ్రత పెరుగుతున్న కొద్దీ కిడ్నీ ఆరోగ్యం మౌనంగా దెబ్బతింటోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్చి నుంచి మే వరకు దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ రోజులు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో చెమట పట్టడం, దాహం మాత్రమే కాకుండా కిడ్నీలపై పడే ఒత్తిడిని ముందుగానే గుర్తించడం అత్యవసరమని వైద్యులు తెలియజేస్తున్నారు.



### వేడి ఎక్కువగా ఉంటే..

కిడ్నీలు శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రించడం, వ్యర్థాలను తొలగించడం, రక్తపోటును సమతుల్యం చేయడం వంటి కీలక పనులు చేస్తాయి. కానీ అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ వ్యవస్థలో అంతరాయం కలుగుతుంది. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం చల్లబడేందుకు రక్తప్రసరణను చర్మం వైపు మళ్లిస్తుంది. దీని వల్ల కిడ్నీలకు చేరే రక్తప్రవాహం తగ్గిపోతుంది. దీనిని రెనల్ హైపోపర్ఫ్యూషన్ అంటారు. ఇదే సమయంలో డీహైడ్రేషన్ కలిసివస్తే, కిడ్నీలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి, విషపదార్థాలను అధికంగా ఫిల్టర్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. పరిశోధనలు సూచిస్తున్నట్లుగా, భారత్‌లో బయట పనిచేసే కార్మికుల్లో తెలియని కారణాలతో వచ్చే కిడ్నీ వ్యాధి పెరుగుతోంది. దీని ప్రధాన కారణాలు నిరంతర వేడి ఒత్తిడి, తగినంత నీరు తీసుకోకపోవడమే అని నిపుణులు తెలియజేస్తున్నారు.

### వీరికి ప్రమాదం ఎక్కువ..

కొన్ని వర్గాల వారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. వృద్ధులు దాహం గుర్తించే సామర్థ్యం తగ్గిపోవడం వల్ల ప్రమాదంలో ఉంటారు. రైతులు, కూలీలు, వీధి వ్యాపారులు వంటి బయట పనిచేసేవారు నేరుగా ఎండలో ఉండడం వల్ల ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇప్పటికే హైపర్‌టెన్షన్, డయాబెటిస్ లేదా ప్రారంభ దశ కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ఈ వేడి మరింత ప్రమాదకరం. వారి కిడ్నీలు అదనపు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. కిడ్నీ ఒత్తిడికి సంబంధించిన లక్షణాలు చాలా సున్నితంగా ఉంటాయి. ఇవి సాధారణ వేసవి అలసటగా కనిపించవచ్చు. మూత్రం తగ్గిపోవడం, 6-12 గంటల పాటు మూత్ర విసర్జన లేకపోవడం ముఖ్య హెచ్చరిక. మూత్రం గాఢమైన రంగులో (గోధుమ లేదా కోక్ రంగు) కనిపించడం తీవ్రమైన డీహైడ్రేషన్ లేదా మసిల్ బ్రేక్‌డౌన్ సంకేతం కావచ్చు. కాళ్లు లేదా ముఖంలో అకస్మాత్తుగా వాపు రావడం కూడా కిడ్నీలు సరిగా పనిచేయడం లేదనే సూచన. అలాగే మానసిక గందరగోళం, చిరాకు, దిక్కుతోచకపోవడం వంటి లక్షణాలు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మెదడు, కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తుంది.

### ఈ సూచనలు పాటించాలి..

ఇక వేసవిలో కిడ్నీల సంరక్షణకు చర్యలు తీసుకోవడం చాలా అవసరం. వేసవిలో కిడ్నీ రక్షణ కోసం కేవలం నీళు తాగడం సరిపోదు. సరైన హైడ్రేషన్ వ్యూహం అవసరం. దాహం వేసే వరకు వేచి ఉండకుండా తరచూ ద్రవాలు తీసుకోవాలి. ఉప్పు మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి పానీయాలు శరీరంలో కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తాయి. బయట పనిచేసేవారు ప్రతి 20 నిమిషాలకు ఒక గ్లాస్ నీరు తాగడం మంచిది. వేసవిలో ఎక్కువ నీరు కలిగిన పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. పుచ్చకాయ, తర్బూజా, ద్రాక్ష వంటి పండ్లు, దోసకాయ, సొరకాయ వంటి కూరగాయలు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. అత్యధిక ప్రోటీన్ ఆహారాన్ని ఎండ ఎక్కువగా ఉన్న సమయాల్లో తగ్గించడం మంచిది. ఎందుకంటే ప్రోటీన్ మెటబాలిజం వల్ల నీటి అవసరం పెరిగి కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం నివారించాలి. టీ, కాఫీ, మద్యం వంటి పానీయాలు ద్రవ నష్టం పెంచుతాయి కాబట్టి పరిమితంగా తీసుకోవాలి. శరీరం వేడెక్కినప్పుడు కాళ్లను చల్లని నీటిలో ఉంచడం వంటి చిన్న మార్పులు కూడా శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. వాతావరణ మార్పులతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు కూడా మారాలి. 45 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతల సమయంలో కిడ్నీలు సులభంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఈ వేసవిలో కిడ్నీ సంరక్షణను తప్పనిసరిగా తీసుకోవాల్సిన చర్యగా భావించాలి. మూత్రాన్ని గమనించడం, నీడలో ఉండడం, సరైన హైడ్రేషన్ పాటించడం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# మహిళల్లో పెరుగుతున్న గుడ్ గర్ల్ సింద్రోమ్ సమస్య.. ఏంటిది.. దీని వల్ల ఏం జరుగుతుంది..?

గుడ్ గర్ల్ సింద్రోమ్ అనేది అధికారిక వైద్య నిర్ధారణ కాకపోయినా, సమాజం విధించిన అంచనాల ప్రభావంతో ఏర్పడే ప్రవర్తనా నమూనాగా నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితిలో మహిళలు పరిపూర్ణంగా కనిపించడానికి, ఇతరుల అభిమానం పొందడానికి తమ వ్యక్తిగత అవసరాలను అణచివేస్తుంటారు. దీని వల్ల పీపుల్ ప్లీజింగ్, గొడవల పట్ల భయం, స్వీయ హద్దులను నిర్ధారించలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. అలాగే ఈ సింద్రోమ్ వల్ల మహిళలలో హార్మోన్ అసమతుల్యతలు పెరుగుతున్నాయని, బయటకు ఒత్తిడి కనిపించకుండా ఎప్పుడూ అంచనాలకు తగ్గట్టు ఉండాలనే ప్రయత్నం శరీరంలో నిరంతర ఒత్తిడిని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా భావోద్వేగాలను ఎక్కువ కాలం అణచివేయడం వల్ల శరీరం ఎప్పుడూ స్ట్రెస్ మోడ్ లోనే ఉండిపోతుంది. న్యూరోసైన్స్ అండ్ బయో బిహేవియరల్ రివ్యూస్ వంటి పరిశోధనలు భావోద్వేగ ఒత్తిడి కారణంగా హార్మోన్లలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని సూచిస్తున్నాయి.

### కార్టిసాల్ స్థాయిలు నిరంతరంగా అధికమే..

మాలిక్యులర్ సైకియాట్రీ పరిశోధన ప్రకారం, నిరంతరం ఇతరుల ఆమోదం కోసం ప్రయత్నించడం, వైఫల్య భయం ఉండటం వంటివి మెదడులో థ్రెట్ సిగ్నల్‌ను కలిగిస్తాయి. దీంతో హైపోథాలమస్-పిట్యూటరీ-అడ్రినల్ యాక్సిస్ సక్రియమై హార్మోన్ సమతుల్యత దెబ్బతింటుంది.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి సీఎం రేవంత్ రెడ్డి



- కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి..
- స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి..
- ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి..
- మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఖమ్మం ఐడీఓసీ నుండి పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎం లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధం గా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు 3 వేల 873 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాకలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 2 లక్షల 22 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 2 లక్షల 78 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు తెలిపారు. గత వారం రోజుల్లోనే లక్షా యాభై వేల టన్నుల అదనపు నిల్వ సామర్థ్యాన్ని సృష్టించి కొనుగోళ్లు వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఎస్ఓ చందన్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జ్ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, ఆర్టీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ కు గొప్ప చరిత్ర ఉంది

- డాక్టర్ కాప మురళీకృష్ణ
- వైరా లయన్స్ క్లబ్ నూతన, 21 వ అధ్యక్షుని గా
- కొల్లా రాంబాబు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 వైరా ( అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ 21వ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వైరా క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు తెలిపారు.వైరా లో సాయిబాబ మందిరంలో మంగళవారం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగులో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో కొల్లా రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. 2026,--27 సంవత్సరానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కొల్లా రాంబాబు ఉపాధ్యక్షులుగా చెరుకూరి శ్రీనివాసరావు రెండోవ ఉపాధ్యక్షులుగా మరికంటి రాంగోపాల్ సెక్రటరీగా గద్దెనీరజ కోశాధికారిగా సుగ్గల మాధవి జిఎంటి కోఆర్డినేటర్ గా ఏపూరి రాజారావు జి ఈ టి కోఆర్డినేటర్ గా నంబూరి రామారావు జిఎస్టి కోఆర్డినేటర్ గా కొమిరిశెట్టి శ్రీధర్ పిఆర్వో గా గద్వాల రవీందర్ ఎన్నికైనట్లు వై బుచ్చి రామారావు తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని 21వ వసంతంలో అడు గిడుతున్న సందర్భంలో ఆయన హర్షం ప్రకటించారు వైరా లయన్స్ క్లబ్ గొప్ప చరిత్ర కలిగి ఉందని అందుకు పూర్వాధ్యక్షులు సహకారం క్లబ్ సభ్యుల అంకిత భావం గా పని చేయటం క్లబ్బుకు చాలా గర్వకారణం అని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గొనడం క్లబ్బుకు మంచి ఆదరణ లభించిందని అన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అంతర్జాతీయ స్థాయిలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు కోట్లాది రూపాయలతో పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మన్నలు పొందిందని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక పట్ల జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ (డిజి) రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత ఎల్ సి ఐ ఎఫ్ చింతలపూడి వెంకటేశ్వరరావు కోఆర్డినేటర్ జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు గజ్జల కృష్ణమూర్తి క్లబ్బు సీనియర్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు మాదినేని దుర్గాప్రసాద్ కిషన్ రాయ్ మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం మిట్టపల్లి శ్రీనివాసరావు కన్యదారి హనుమాయమ్మ నంబూరి శ్రీనివాసరావు తదితరులు నూతన కమిటీకీ అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా గారపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు

- దంపతులను సన్మానించిన కట్ల రంగారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 వైరా (అక్షరం న్యూస్)

సిద్దిపేట జిల్లా మామిడాల గ్రామం నందు గారపాటి శ్రీధర్ చౌదరి రేణుక చౌదరి చే నిర్మించబడిన అభయ ఆంజనేయ స్వామి గుడి నందు గారపాటి శ్రీధర్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా వారిని మరియు రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి దంపతులను సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ల నాగరాజు ఏపూరి సతీష్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య సభను విజయవంతం చేయండి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా 22వ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పోటు కళావతి, కార్యదర్శి ఏపూరి లతా దేవి అన్నారు, మంగళవారం వైరాలో ఆహ్వాన పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న వైరాలో కమ్మవారి కళ్యాణమండపం నందు జరిగే తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య 22వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ,ఈ సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని వారు అన్నారు. ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి తో పాటు పలువురు మహిళా నాయకురాలు పాల్గొనున్నారు అన్నారు. 8 దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో మహిళల పట్ల నేటికీ వివక్ష కొనసాగుతూనే ఉంది అని మహిళల హక్కుల ఉల్లంఘన సంక్షేమ పథకాల్లో కోత విధిస్తూనే ఉన్నారని సమాన పనికి సమాన వేతనం అనేది కేవలం కాగితాలకే పరిమితం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొండపాటి రమేష్ యామాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విలేజ్ గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- కమ్యూనిటీ భవనాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలి..
- సెన్సస్--2027 సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి..
- తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలి..
- రఘునాథపాలెం గ్రామంలో సోలార్ మోడల్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.రఘునాథపాలెం గ్రామంలో అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో "సోలార్ విలేజ్"గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొత్త పల్లెవెలుగు బస్సు సర్వీస్ ప్రారంభించినఅశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

- అశ్వారావుపేటను మినీ బస్సు డిపోగా అభివృద్ధి చేస్తాం...
- త్వరలో ఈవీ బస్సులు అందుబాటులోకి
- గ్రామీణ రవాణా వ్యవస్థ బలోపేతానికి
- ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఎమ్మెల్యే జారె ..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మరో శుభవార్త అందింది. గ్రామీణ ప్రాంత ప్రజల రవాణా సమస్యలను పరిష్కరించే దిశగా అశ్వారావుపేట నుండి మారుమూల గ్రామాలను కలుపుతూ జిల్లా కేంద్రం కొత్తగూడెంకు వెళ్లేందుకు కొత్త పల్లెవెలుగు బస్సు సర్వీస్‌ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా ప్రారంభించారు. ఈ కొత్త సర్వీస్ ప్రారంభంతో ఎన్నో ఏళ్లుగా రవాణా సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న గ్రామీణ ప్రజలకు భారీ ఊరట లభించింది.ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భరా బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన నేపథ్యంలో ఈ కొత్త సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, అశ్వారావుపేట నియోజకవర్గంలోని అనేక మారుమూల గ్రామాలకు సరైన రవాణా సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు కళాశాలలు, ఉద్యోగులు కార్యాలయాలు, రైతులు మార్కెట్లు, ప్రజలు ఆసుపత్రులకు వెళ్లేందుకు గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతూ అధిక ఖర్చులు భరించాల్సి వచ్చేదని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం గ్రామీణ ప్రాంత మహిళలకు కూడా పూర్తిస్థాయిలో అందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అయితే బస్సు సర్వీసులు లేకపోవడంతో మహిళలు ఆ పథకం ప్రయోజనాలను వినియోగించుకోలేకపోతున్నారని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. వెంటనే రవాణా శాఖ అధికారులతో చర్చించి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ కొత్త పల్లెవెలుగు సర్వీస్‌ను ప్రారంభించామని వెల్లడించారు.గ్రామీణ ప్రాంత అభివృద్ధికి రవాణా వ్యవస్థ ఎంతో కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రవాణా సదుపాయాలు మెరుగుపడితే విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార రంగాల్లో గ్రామీణ ప్రజలకు మరింత అవకాశాలు లభిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు జిల్లా కేంద్రానికి సులభంగా చేరుకునేలా మరిన్ని బస్సు సర్వీసులు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

అలాగే నియోజకవర్గంలోని బస్సు స్టాండ్ల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రస్తుతం అధ్వాన్నంగా ఉన్న చంద్రుగొండ, దమ్మపేట, మందలపల్లి బస్ స్టాండ్లను ఆధునీకరించే పనులు త్వరలో వేగవంతం కానున్నాయని చెప్పారు. ప్రయాణికులకు తాగునీరు, కూర్చునే సదుపాయాలు, మరుగుదొడ్లు, షెల్టర్లు వంటి మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.అశ్వారావుపేట బస్టాండ్‌ను మినీ బస్సు డిపోగా అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో నియోజకవర్గానికి మరిన్ని బస్సులు కేటాయించే అవకాశం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలకు రవాణా సేవలు మరింత విస్తరించనున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, త్వరలో 10 నుంచి 15 వరకు ఈవీ బస్సులను అశ్వారావుపేట నియోజకవర్గానికి అందుబాటులోకి తీసుకురానున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. ఈవీ బస్సులు అందుబాటులోకి రావడం ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా ప్రయాణికులకు ఆధునిక, సౌకర్యవంతమైన ప్రయాణం లభిస్తుందని చెప్పారు.ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం కావడంతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపడుతున్న ఎమ్మెల్యే సేవలను వారు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అంజనాపురం గ్రామంలో శ్రీ భక్తాం జనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి
- దయానంద్ దేవాలయంలో ప్రత్యేక పూజలు..
- కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన
- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 తల్లాడ (అక్షరం న్యూస్)ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో శ్రీ భక్తాం జనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాగమయి కమిటీ నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ.. హనుమాన్ జయంతి సందర్భంగా వాడవాడలా ప్రముఖ దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకోవడం మంచి శుభప్రదం అని అన్నారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని రైతు సోదరులు పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరారు. హిందూ సమ్మేళన సమితి తల్లాడ వారి ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురూజీ వాలి ఆనంద హిందూ ప్రచార ధర్మకర్త వేలాద్రి శ్రీ భక్తాంజనేయ స్వామి కమిటీ సభ్యులు గ్రామ ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు, గ్రామ సర్పంచ్ నల్లగొర్ల రాధా కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్ రావు, గురజాల వెంకటయ్య, కొమ్మినేని రాంబాబు, చందా వెంకటేశ్వర్లు, కిన్నెర వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, కోటేశ్వరరావు, భూక్యా రాము, పాముల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, సర్పంచులు కటిక కిరణ్ కుమార్, భూక్యా కాళోజీ, దుగ్గుదేవర నాగ నరసింహారావు, ఉపసర్పంచ్ గుజ్జులపూడి చింటూ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవిందు శీను, తాళ్ల వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ ఆదూరి దాసరావు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా అంజయ్య,కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షుడు వారాల అజయ్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎస్కే జమాల్,హిందూ సమ్మేళనం నిర్వాహకులు శ్రీరామ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీటితో పంటపొలాలకు ముప్పు

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీవో శైలజ రాణి**



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 12 (అక్షరం న్యూస్):

సింగరేణి ఆర్ అండ్ ఆర్ సైడ్ డ్రైనేజ్ వాటర్ కారణంగా పంట పొలాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందంటూ రైతులు ఇటీవల మంథని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.రాంనగర్, సీటూ క్వార్టర్స్, పాత లద్నాపూర్ ఫ్లాట్స్, కొత్త ఫ్లాట్స్ ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ నీటిని రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల వద్దకు మళ్లించేలా సింగరేణి సంస్థ డ్రైనేజీ నిర్మాణానికి టెండర్ పనులు పిలిచినట్లు రైతులు తెలిపారు. పై ప్రాంతాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు కిందనున్న వ్యవసాయ భూముల్లోకి చేరి పంటలకు నష్టం కలిగించే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో మంగళవారం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలోని పరిస్థితులను ఎంపీడీవో బద్రి శైలజ రాణి పరిశీలించారు. ఆమెతో పాటు గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, గ్రామ కార్యదర్శి సంతోష్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ పై ప్రాంతాల నుంచి వచ్చే సైడ్ డ్రైనేజీ నీటితో పంట పొలాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు నష్టం కలగకుండా అవసరమైన మేరకు పట్టాభూమి సేకరించి, పూర్తిస్థాయిలో సింగరేణి సంస్థ ద్వారా డ్రైనేజీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్టిపిసి లో సకాలంలో వేతనం ఇవ్వాలి ఏఐటియుసి


జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐడి యాక్ట్ 1948 నిబంధనల ప్రకారం వేతనాలు సకాలంలో చెల్లించాలని రామగుండం ఏరియా ఫ్యాక్టరీ కాంట్రాక్టు క్యాజువల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎన్ టి పి సి లో ఆయన మాట్లాడుతూ ఐడి యాక్ట్ 1948 నిబంధనల ప్రకారం ప్రతి నెల 26 తేదీ నుండి మరుసటి నెల 25వ తేదీ వరకు పనిచేసిన కార్మికులకు 1వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, అలాగే నెలలో 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు పనిచేసిన కార్మికులకు మరుసటి నెల 7వ తేదీ లోపు కాంట్రాక్టర్లు కార్మికులకు వేతనాలు చెల్లించాలని కోరారు.

అలాగే ఎన్టిపిసి యాజమాన్యం ఈ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లకు ఒక సర్క్యులర్ విడుదల చేసి కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.

## పాలకుల ఆచరణే ప్రజా ప్రబోధం

- లాల్ బహదూర్ శాస్త్రి నైతికత ముందు మోకరిల్లిన జనం
- నేటి ఆర్థిక క్రమశిక్షణకు హారతి పడతారా
- లక్ష్యం మంచిదే అయినా అమలు సాధ్యమా






అక్షరం న్యూస్ ప్రతినిధి, సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా, మే 12 ,

(మహమ్మద్ యూసుఫ్ అలీ )మన దేశ చరిత్రలో దేశ ప్రధాని పిలుపు కు, ప్రజల ఆచరణకు మధ్య ఉన్న బంధాన్ని ప్రస్తావించాల్సి వస్తే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పేరు అందరికంటే ముందు ఉంటుంది.1965లో భారతదేశం పాకిస్తాన్‌తో యుద్ధం చేస్తున్న సమయంలో దేశంలో తీవ్రమైన ఆహార కొరత ఏర్పడింది. ఆ క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని గట్టెక్కించడానికి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశ ప్రజలందరినీ "వారానికి ఒకరోజు భోజనం మానేయండి"అని పిలుపునిచ్చారు. అయితే, ఆ పిలుపు నివ్వడానికి ముందు తన ఇంట్లో వంట చేయవద్దని భార్యకు సూచించారు, ముందుగా తన కుటుంబంతో ఒక రోజు ఉపవాసం ఉన్నారు. తన ఇంట్లో ఆచరించి చూసిన తర్వాతే దేశ ప్రజలకు ఈ విజ్ఞప్తి చేశారు. స్వయంగా దేశ ప్రధాని ఆచరిస్తున్నారనే గౌరవం తో దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు స్వచ్ఛందంగా సోమవారం పూట భోజనం మానేసేలా చేసింది. నేడు విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడడానికో లేదా ఆర్థిక క్రమశిక్షణ కోసమో "బంగారం కొనవద్దు, కార్లలో తిరగవద్దు, విదేశీ ప్రయాణాలు మానుకోవాలి" అంటూ మన దేశ ప్రధాని ఇచ్చిన పిలుపుకు మధ్య వ్యత్యాసం ఉంది. నాటి పరిస్థితులకు, నేటి ఆర్థిక విధానాలకు మధ్య చాలా ఆంతర్యం ఉంది. నాడు అది ప్రాణసంకటమైన ఆహార కొరత. నేడు మనం ఆర్థిక వృద్ధికి సంబంధించిన వినియోగ వస్తువులు. బంగారంపై మోజు తగ్గించడం లేదా విదేశీ ప్రయాణాలు నియంత్రించడం ద్వారా దేశ సంపద బయటకు వెళ్లకుండా చూడాలనే లక్ష్యం మంచిదే అయినప్పటికీ, అది కేవలం ప్రజల త్యాగం మీదనే కాకుండా ప్రభుత్వాల పటిష్టమైన ఆర్థిక వ్యూహాల మీద కూడా ఆధారపడి ఉండాలి. స్వయంగా దేశ ప్రధాని ఇచ్చిన పిలుపు సఫలం కావాలంటే, వాటి వెనుక కూడా అంతే మోతాదు లో నైతిక బాధ్యత ఉండాలి. పాలకులు, ఉన్నతాధికారులు విలాసాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలిచినప్పుడే, సామాన్య ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తుంది. మొత్తం ప్రబుత్వ యంత్రాంగం ప్రధాని పిలుపు తో కదలాలి. మంత్రులకు ఎమ్మెల్యేల కు కాన్వాయ్ లు తగ్గించాలీ, ప్రతీ అధికారి బస్సు లో ప్రయాణం చేయాలి. చిన్న చితకా నాయకులు కూడా తమ కార్లు వాడకం ఆపేయాలి. ప్రబుత్వ కార్యాలయాల్లో కార్ల ప్రవేశాన్ని నిషిద్ధంగా ప్రకటించాలి. నిజానికి, పాలకుడు స్వయంగా ఆచరించి చూపినప్పుడు ఆ పిలుపునకు ఒక పవిత్రత వస్తుంది. లాల్ బహదూర్ శాస్త్రి ఎలాగైతే తన వంటగది నుండే పొదుపును మొదలుపెట్టారో, నేటి పాలకులు కూడా ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకుంటూ, విదేశీ పర్యటనలను పరిమితం చేసుకుంటూ ప్రజలకు పిలుపునిస్తే, అది మరింత ప్రభావ వంతంగా ఉంటుంది. కేవలం సామాన్యులే త్యాగాలు చేయాలని కోరడం కాకుండా, నాయకత్వం వహించే వారు కూడా ఆ మార్గంలో నడిచినప్పుడే దేశం క్లిష్ట పరిస్థితుల నుండి త్వరగా బయట పడగలుగుతుంది. ప్రధాని ఇచ్చే ఏ పిలుపైనా ప్రజల హృదయాలకు చేరాలంటే దానికి లాల్ బహదూర్ శాస్త్రి వంటి నిబద్ధత, నైతిక స్పృహ తోడవ్వాలి. ఇంత నిభద్దత తో అమలు చేస్తే తప్పకుండా దేశ ప్రధాని ఇచ్చిన పిలుపు కు ఒక సార్ధకత ఉంటుంది.అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది.

## తుమ్మల అభిమానుల సభను జయప్రదం చేయండి

- సుడా చైర్మన్ పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్
- ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 12 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాజకీయ జీవితంలో మంత్రిగా 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తుమ్మల అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు .నిబద్ధతగల నాయకునికి తుమ్మల అభిమానులు ఏర్పాటు చేస్తున్న సభలలో కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారి ఆశయాలను కొనసాగే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గ్రంథాల చైర్మన్ ఖాదర్ బాబా, ఎన్ వి , తిలక్ , చోట బాబా, గంగరాజు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో సర్పంచ్ ప్రతిమ

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 12 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ గుడిలో జరిగిన జలాభిషేకంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధర్మాల రాజసంపత్, భారీగా భక్తులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ మండల మహాసభలు విజయవంతం చేయండి

●డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ పిలుపు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం మీద

లిపెద్దపల్లి జిల్లా 14 మండలాల్లో ఏఐటీయూసీ మండల నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి మండలంలో ఉన్న యూనియన్స్ ను కలుపుకొని మండల ఏఐటీయూసీ మహాసభలు మే 12 నుండి జూన్ 10 వరకు నిర్వహించుకోవడానికి మండల నాయకత్వం సమయత్వం కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం భోజనం హమాలి గ్రామపంచాయతీ అంగన్వాడి ఆశ ఏఎన్ఎం తదితర విభాగాలను కలుపుకొని మండల నిర్మాణాన్ని పటిష్టపరుచుకోవాలని కోరారు. దేశంలో కార్మిక చట్టాలు శరవేగంగా మారుతున్న ఈ తరుణంలో కార్మిక వర్గం పై పని భారం మోపడానికి పని గంటలు తగ్గించడానికి ఉపాధి హక్కు ఉద్యోగ భద్రత లేకుండా చేయడానికి పెట్టుబడిదారులు పన్నాగం పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 44 కార్మిక చట్టాలను రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని జాతీయ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా అన్ని మండలాల్లో ఏఐటియూసి పటిష్ట నిర్మాణం విస్తరించాలని ప్రతి ఏఐటియూసి కార్యకర్త కృషి చేయాలని ఏఐటియుసి శ్రేణులకు కడారి సునీల్ పిలుపునిచ్చారు

# వేసవి జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేపట్టాలి

●ఎంపీడీవో బద్రి శైలజ రాణి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 12 అక్షరం న్యూస్ :

మండలంలోని రామగిరి ఖిల్లా ప్రాంతంలో కొనసాగుతున్న ఈజీఎస్ పనులను మంగళవారం ఎంపీడీవో బద్రి శైలజ రాణి,రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలను ఆమె పరిశీలించి సిబ్బంది కిపలు సూచనలు చేశారు.వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ పనులు నిర్వహించాలని ఆమె సూచించారు. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రంగా ఉండటంతో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.పనుల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. కూలీల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి పనిస్థలంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు.అనంతరం అక్కడి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాది ఏపీఎం వి.మౌనిక, సెక్రటరీ గంగుల సంతోష్,టీ.ఏ ఎం.అఖిల, ఫీల్డ్ అస్సిటెంట్ ఎస్.జ్యోతి కుమార్ పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న తొలి సర్పంచ్ ఎండి మంజూర్

●గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించిన నాయకులు



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 12 (అక్షరం న్యూస్)

రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లొంక కేసారంగ్రామ తొలి సర్పంచ్ ఎండి మంజూర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దీవెనలతో గ్రామ ప్రజలు పాడిపంటలతో, పిల్లాపాపలతో సుఖశాంతులతో చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ వీరబోయిన శ్రీనివాస్, వార్డు సభ్యులు నామని రామ్మూర్తి, ఎగ్గం మల్లేశ్వరి-సదయ్య, బండి లక్ష్మి-శంకరయ్య, ఎండి జాఫర్, ఎండి రసమల్ల రాజమౌళి, ఆరిఫ్, ఓజ సురేష్, ఓదెలు, శ్రీనివాస్, బోయిని శ్రీధర్, జాగరి మహేష్, బోయిని కుమార్, ముసలి రమేష్, గెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి లేకపోతే ఆందోళన తప్పదు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో నమోదైన పోక్సో కేసులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్‌లు సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 8న మైనర్ బాలికపై అత్యాచారం చేశాడనే ఆరోపణలతో బండి సాయి భగీరథపై పోక్సో కేసు నమోదైందని, అయితే కేసు నమోదై మూడు రోజులు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. పోక్సో చట్టం ప్రకారం బాధితురాలి వాంగ్మూలాన్ని వెంటనే న్యాయమూర్తి ముందు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేసి విచారణ జరపాల్సి ఉన్నప్పటికీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.గతంలో కూడా బండి సాయి భగీరథపై ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, దాడుల ఆరోపణలు వచ్చాయని, ప్రస్తుతం మైనర్ బాలికపై అత్యాచారం చేశాడనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు బాధిత బాలికపై హనీ ట్రాప్ పేరుతో కౌంటర్ కేసు పెట్టడం దుర్మార్గమని విమర్శించారు.రాజకీయ, ఆర్థిక ప్రభావంతో కేసును మాఫీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన వారు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా



ఉన్న బండి సంజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధిత బాలికకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించి, కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే _ంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బండి ప్రకాష్‌ను పరామర్శించిన రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 12/ అక్షర న్యూస్ -:

మాజీ మావోయిస్టు నేత రాష్ట్ర కమిటీ సభ్యుడు సింగరేణి కార్మిక సమాఖ్య కోల్ బెల్ట్ ఇంచార్జ్ బండి ప్రకాష్ కిడ్నీ వ్యాధి బారిన పడి ఇటీవల లొంగిపోగా మందమర్రిలోని తన ఇంటి వద్ద చికిత్స తీసుకుంటు ఉన్నారు. మంగళవారం సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ నాయకులు బండి ప్రకాష్ ను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధి మందులతో నయమై ఛాన్స్ లేదని డయాలసిస్ ఒకటే మార్గమని డాక్టర్లు పేర్కొన్నారని తెలిపారు. కనుక వారానికి రెండుసార్లు కిడ్నీలను డయాలసిస్ చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యానికి అయ్యే ఖర్చును మాజీ విప్ నల్లాల ఓదేలు చూసుకుంటున్నాడని అని తెలిపారు. బండి ప్రకాష్ ను పరామర్శించిన వారిలో సింగరేణి రిటైర్డ్ కార్మిక అసోసియేషన్ అధ్యక్షులు వాసాల శంకర్, ప్రధాన కార్యదర్శి నెల్లి వీరన్న, ఉపాధ్యక్షులు పోలు సంపత్, కోశాధికారి ఆసం కొమురన్న, ప్రచార కార్యదర్శి దాసరి ఎల్లారం, గౌరవ సలహాదారులు తుంగపిండి శంకర్, దేవుడు రాజన్నలు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో విద్యుత్ వెలుగులు

●కల్వచర్ల గ్రామ సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 12 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లకు నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకున్నారు. ఈ సమస్యలను మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత ఈడీ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన కరెంట్ పోల్స్, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ఈడీ వెంకటరమణ, ఏఈ మహేందర్ రెడ్డి, లైన్‌మన్ శ్రీనివాస్ గ్రామస్థులకు తెలిపారు.అలాగే త్వరితగతిన ఎస్టిమేట్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా విద్యుత్ సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు త్వరలోనే విద్యుత్ వెలుగులు అందనున్న నేపథ్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, సంబంధిత అధికారులకు మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికులు ఆందోళన చెందవద్దు సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ కట్టుబడి ఉంది

●ఆర్జీ-3 ఏపీఏ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 12 (అక్షరం న్యూస్):

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని అర్జీ-3 ఏపీఏ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రామగిరి మండలంలోని ఐఎన్టియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అలాగే సింగరేణి సంస్థ సీఎండీని కలిసి వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆందోళనలు, సమస్యలు మరియు సంస్థ అభివృద్ధికి సంబంధించిన అంశాలను సుదీర్ఘంగా వివరించినట్లు తెలిపారు. దీనికి స్పందించిన రాష్ట్ర మంత్రులు, సీఎం సలహాదారులు మరియు సీఎండీ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ బోర్డు వ్యవహారంలో జరిగిన అవకతవకలను ప్రస్తావిస్తూ, అన్ఫిట్ పేరుతో కార్మికుల నుండి లక్షల రూపాయలు వసూలు చేసిన పరిస్థితులు పునరావృతం కాకుండా నిజాయితీగా వ్యవస్థ కొనసాగించాలని కోరినట్లు తెలిపారు.అదేవిధంగా పెరెక్స్‌పై ఐటీని సింగరేణి సంస్థ నుండే చెల్లించడం, సంతింటికల సమస్యల పరిష్కారం, కొత్త గనులు ప్రారంభించకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపోతున్న నేపథ్యంలో వెంటనే కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు వేజెస్ అమలు చేయాలని జనక్ ప్రసాద్ కోరగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ఆధ్వర్యంలో చర్చలు కొనసాగినట్లు వెల్లడించారు.సింగరేణి సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు రాష్ట్ర మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే సమావేశం జరిగి సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోట రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు వుయ్యాల కుమారస్వామి, జీఎం కమిటీ సభ్యులు ఎల్లంకి రావు, పిట్ కార్యదర్శులు రామిడ్ల మనోహర్, కె.ఎన్. చారి, ఎనగందుల సదానందం, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు బుద్దే సదానందం, సోషల్ మీడియా ఇంచార్జి మేకల మారుతి యాదవ్, నాయకులు అర్జున్, ఇంద్రసేన రెడ్డి, సతీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ, ద్రావిడ్ సరసన శ్రేయాస్ అయ్యర్



ఐపీఎల్ లో కొన్ని జట్లపై కొందరు ఆటగాళ్లకు అదిరిపోయే రికార్డు ఉంటుంది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కు ఢిల్లీ క్యాపిటల్స్ అంటే చాలా ఇష్టం అని మరోసారి నిరూపితమైంది. సోమవారం జరిగిన మ్యాచ్ లో శ్రేయాస్ చెలరేగి ఆడి ఒక అరుదైన ఎలైట్ లిస్ట్ లో చోటు సంపాదించాడు. గతంలో ఐపీఎల్ లెజెండ్స్ అయిన రాహుల్ ద్రావిడ్, విరాట్ కోహ్లీ మాత్రమే ఢిల్లీపై వరుసగా మూడు హాఫ్ సెంచరీలు చేసిన రికార్డు కలిగి ఉండగా, ఇప్పుడు శ్రేయాస్ కూడా వారి సరసన చేరాడు. శ్రేయస్ ఈ రికార్డు అందుకోవడంపై పంజాబ్ ఫ్యాన్స్ ఫుల్ హేపీగా ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో ఒకే టీమ్ పై వరుసగా మూడు సార్లు 50 కంటే ఎక్కువ పరుగులు చేసిన వారి జాబితా పరిశీలిస్తే, రాహుల్ ద్రావిడ్ (రాజస్థాన్ రాయల్స్ తరపున, 2012-13 లో), విరాట్ కోహ్లీ (ఆర్సీబీ తరపున, 2012-13 , 2016-17 లో రెండు సార్లు), శ్రేయాస్ అయ్యర్ (పంజాబ్ కింగ్స్ తరపున, 2025-26 లో) ఉన్నారు. శ్రేయాస్ తన పాత ఫ్రాంచైజీ అయిన ఢిల్లీపై ఎప్పుడూ కంప్లీట్ కంట్రోల్ తో కనిపిస్తాడు. ఈ మ్యాచ్ లో కూడా 157.14 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి అపోజిషన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఢిల్లీపై అతని చివరి స్కోర్లు చూస్తే 54, 42, 18, 33 నాటౌట్, 53, 71 నాటౌట్, 59 నాటౌట్ గా ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే ఢిల్లీ బౌలర్లు శ్రేయాస్ ను అవుట్ చేయడానికి ఎంత కష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ధర్మశాల మైదానంలో పంజాబ్ కింగ్స్ కు ప్రియాన్ష్ ఆర్య అదిరిపోయే స్టార్ట్ ఇచ్చాడు. కేవలం మూడు ఓవర్లలోనే జట్టు స్కోరును 51 పరుగులకు తీసుకెళ్లాడు. అయితే మిడిల్ ఓవర్లలో ఢిల్లీ బౌలర్లు కట్టడి చేయాలని చూసినా శ్రేయాస్ అయ్యర్ తన అనుభవంతో ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించాడు. అనవసరమైన రిస్క్ తీసుకోకుండా సింగిల్స్ తీస్తూనే, లూజ్ బంతులను బౌండరీలకు తరలించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో గేర్ మార్చి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కూపర్ కానోలీతో అతను నెలకొల్పిన 83 పరుగుల పార్టనర్ షిప్ మ్యాచ్ లో హైలైట్ గా నిలిచింది.ఒకవైపు వికెట్లు పడుతున్నా శ్రేయాస్ ఏమాత్రం ఒత్తిడికి లోను కాలేదు. మ్యాచ్ పరిస్థితికి తగ్గట్టుగా బ్యాటింగ్ చేస్తూ పంజాబ్ కు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. ఢిల్లీ బౌలర్లు ప్లాన్ల మీద ప్లాన్లు వేసినా శ్రేయాస్ దగ్గర అన్నింటికీ సమాధానం చెప్పాడు. టాప్-2 రేసులో ఉండాలంటే ప్రతి మ్యాచ్ గెలవాల్సిన స్థితిలో పంజాబ్ కు తన కెప్టెన్ ఇలాంటి ఫామ్ లో ఉండటం పెద్ద ప్లస్ పాయింట్. ఢిల్లీపై అతని ట్రాక్ రికార్డ్ చూస్తుంటే భవిష్యత్తులో మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమనిపిస్తోంది.

## కోహ్లీపై తప్పుడు ప్రచారం చేస్తే డబ్బులు ఆఫర్



**జర్మన్ మోడల్, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూయెన్సర్ జ్లాజ్**

జర్మన్ మోడల్, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యూయెన్సర్ లిజ్లాజ్ మరోసారి వార్తల్లో? క్రికెటర్ విరాట్? కోహ్లీ ఇన్?స్టాగ్రామ్? 'లైక్' కాంట్రవర్సీ ఎపిసోడ్?లో లిజ్లాజ్ తాజాగా షాకింగ్ విషయం ఒకటి బయటపెట్టింది. విరాట్?పై నెగిటివ్ ప్రచారం చేస్తే భారీగా డబ్బులు ఇస్తామని తనకు కొన్ని మీడియా వెబ్?సైట్లు ఆఫర్ చేశాయని చెప్పింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న లిజ్లాజ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. లిజ్లాజ్ పోస్టుకు విరాట్ అకౌంట్? నుంచి లైక్ రావడంతో ఆమె ఒక్కసారిగా పాపులర్ అయ్యింది. అయితే ఇదే సందర్భంలో కొన్ని మీడియా వెబ్?సైట్లు విరాట్ ఇమేజ్?ను దెబ్బతీయాలని ప్రయత్నించినట్లు లిజ్లాజ్ ఆరోపించింది. కోహ్లీపై నెగిటివ్ ప్రచారం చేయాలని పలు మీడియా సంస్థలు తనను సంప్రదించాయని, అలా చేస్తే భారీ మొత్తంలో డబ్బులు ఇస్తామని చెప్పారని పేర్కొంది. అయితే డబ్బు కోసం ఒక వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేసే మనిషిని తాను కాదని, అందుకే అలాంటి ఆఫర్లను తిరస్కరించినట్లు లిజ్లాజ్ తెలిపింది. 'విరాట్ కోహ్లీ? గురించి తప్పుగా మాట్లాడాలని, అతడు ఏనాడు అనని మాటలు కూడా అన్నట్లుగా చెప్పాలని కొన్ని మీడియా సంస్థలు నన్ను సంప్రదించాయి. ఈ విషయంలో కొద్దిగా బలవంతం కూడా చేశాయి. అది నాకు అసౌకర్యంగా అనిపించింది. కానీ నేను ఎందుకు అలా చెబుతాను? డబ్బు కోసం అతడి ఇమేజ్?ను నేనెందుకు దెబ్బతీయాలి? నేను అస్సలు అలాంటి వ్యక్తిని కాదు' అని లిజ్లాజ్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. అయితే లిజ్లాజ్ వల్లే విరాట్ ఫేమస్ అయ్యాడంటూ కొన్ని కథనాలు ప్రసారం కావడంపై లిజ్లాజ్ రీసెంట్?గా స్పందించింది. తన వల్ల విరాట్ ఫేమస్ అయ్యాడనడం 'హాస్యాస్పదం' అని చెప్పింది. ప్రపంచంలోనే ప్రముఖ అథ్లెట్లలో విరాట్ ఒకడని తెలిపింది. 'నా వల్ల విరాట్?కు ఫేమ్ వచ్చింది అనడం హాస్యాస్పదం. అతను ప్రపంచంలోని ఫేమస్ పర్సనాలిటీల్లో ఒకడు. అది నేను చెప్పడం కాదు. అందరికీ తెలుసు. అయితే నేను ఒక విషయంలో స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. ఏంటంటే, జర్మనీలో క్రికెట్ అంతగా చూడరు' 'అందుకే జర్మన్ మీడియాలో అతడు ఎక్కువగా కనిపించడు. కానీ నా పోస్టుకు లైక్ కొట్టిన కాంట్రవర్సీ వల్ల ఇక్కడి మీడియాలో అతడి పేరు వినిపించింది. అందుకే వాళ్లు అలా రాసినట్లున్నారు. అందుకే విరాట్ గురించి జర్మనీ మీడియాకు నేను వివరంగా చెప్పాను. అంతేకానీ నా వల్ల విరాట్ ఫేమస్ అయ్యాడని నేను ఎప్పుడూ చెప్పలేదు. చెప్పను కూడా' అంటూ మాట్లాడిన వీడియో ఒకటి లిజ్లాజ్ ఇన్?స్టాలో షేర్ చేసింది.

# టిమ్ డేవిడ్‌కు భారీ జరిమానా..





ఐపీఎల్ లో గెలుపోటములు సహజమే అయినా, ఆటగాళ్ల ప్రవర్తన అనేది చాలా ముఖ్యం. ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన మ్యాచ్ లో ఆర్సీబీ ప్లేయర్ టిమ్ డేవిడ్ హద్దులు దాటి ప్రవర్తించాడు. ఈ మ్యాచ్ లో అతను డకౌట్ అయినప్పటికీ, డగౌట్ లో కూర్చుని తన టీమ్ ను ఉత్సాహపరిచాడు. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత అతను చేసిన ఒక అభ్యంతరకరమైన సైగ కెమెరాలకు చిక్కింది. గతంలో ముంబై ఇండియన్స్ కు ఆడిన డేవిడ్, ఇప్పుడు అదే టీమ్ పై గెలిచిన జోష్ లో తన ఫీలింగ్స్ ను కంట్రోల్ చేసుకోలేకపోయాడు. టిమ్ డేవిడ్ ప్రవర్తన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.6ను ఉల్లంఘించినట్లు మ్యాచ్ రిఫరీ అమిత్ శర్మ నిర్ధారించారు. ఇది అశ్లీలమైన లేదా అభ్యంతరకరమైన సైగగా పరిగణిస్తూ, అతని మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా వేశారు. టిమ్ డేవిడ్ కూడా తన తప్పును ఒప్పుకోవడంతో వివాదం సర్దుమణిగింది. కానీ స్టార్ ఆటగాళ్లు ఇలాంటి పనులు చేయడం ఫ్యాన్స్ ను కాస్త నిరాశకు గురిచేసింది.ఈ మ్యాచ్ ఆద్యంతం నరాలు తెగే ఉత్కంఠతో సాగింది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 166 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి ఆరంభంలోనే షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సున్నాకే వెనుదిరగగా, దేవదత్ పడిక్కల్ 12 పరుగులకే అవుట్ అయ్యాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా 8 పరుగులకే వెనుదిరగడంతో ఆర్సీబీ 39 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో కృనాల్ పాండ్యా ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. క్రాంప్స్ (కండరాలు పట్టేయడం) ఇబ్బంది పెడుతున్నా లెక్కచేయకుండా 46 బంతుల్లో 5 సిక్సర్లు, 4 ఫోర్లతో 73 పరుగులు చేసి జట్టును విజయానికి దగ్గరగా తీసుకెళ్లాడు. బౌలింగ్ లో 4 వికెట్లు తీసి ముంబైని దెబ్బకొట్టిన భువనేశ్వర్ కుమార్, బ్యాటింగ్ లోనూ మెరిశాడు. ఆఖరి ఓవర్లో విజయానికి 15 పరుగులు కావాల్సిన సమయంలో భువీ ఒక సిక్సర్ బాది ఒత్తిడి తగ్గించాడు. చివరి బంతికి రెండు పరుగులు అవసరం కాగా, ఆర్సీబీ ఆ పరుగులు తీసి థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసింది. ముంబై బౌలర్లలో కార్బిన్ బాష్ 4 వికెట్లతో చెలరేగినా ఫలితం లేకపోయింది. ఈ విజయంతో ఆర్సీబీ 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లగా, డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ లీగ్ నుంచి నిష్క్రమించింది. మ్యాచ్ 18వ ఓవర్లో నమన్ ధీర్, తిలక్ వర్మ మధ్య జరిగిన మిస్ కమ్యూనికేషన్ వల్ల కృనాల్ పాండ్యా ఇచ్చిన క్యాచ్ మిస్ అయింది. ఆ ఛాన్స్ ను వాడుకున్న కృనాల్ వరుస సిక్సర్లతో మ్యాచ్ ను మలుపు తిప్పాడు. చివర్లో టిమ్ డేవిడ్ సున్నాకే అవుట్ అయినా, భువీ ఫినిషింగ్ టచ్ తో బెంగళూరు గెలిచింది. ఓవరాల్ గా ఈ మ్యాచ్ ఒక రోలర్ కోస్టర్ రైడ్ లా సాగింది. ఇటు ఆట పరంగా, అటు వివాదాల పరంగా ఈ సండే మ్యాచ్ క్రికెట్ లవర్స్ కు మంచి మసాలా అందించింది.

# కమల్-రజనీ మూవీలో త్రిష



తమిళనాడులో ఎన్నికల సందడి మొదలు... గత కొన్ని రోజులుగా త్రిష పేరు మార్మోగిపోతోంది. ముఖ్యమంత్రిగా తమిళ సూపర్ స్టార్ విజయ్ ప్రమాణ స్వీకారోత్సవంలోనూ త్రిష ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమిళ నాడు రాజకీయాల్లోకి ఆమె కూడా ప్రవేశిస్తారన్న ప్రచారం సామాజిక మాధ్యమాల్లో మొదలైంది. అయితే ఆమె వరుస సినిమాలతో సందడి చేయబోతోంది. మరోవైపు కొత్త ప్రాజెక్టుల విషయంలోనూ ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి చేయనున్న సినిమాలోనూ త్రిష కథానాయికగా నటించనున్నట్టు సమాచారం. నాలుగున్నర దశాబ్దాల తర్వాత రజనీకాంత్, కమల్‌హాసన్ కలిసి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.




ఆ సినిమాలోనే త్రిష ఓ కథానాయికగా నటించ నున్నట్టు తెలుస్తోంది. అదే నిజమైతే ఈ కలయిక మరింత ప్రత్యేకం కానుంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన అనంతరం ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు త్రిష. ప్రేమ ఎప్పుడూ గట్టిగానే వినిపిస్తుంది... అనే వ్యాఖ్యని జోడిస్తూ, తన ముస్తాబు వెనకున్న తన బృందానికి కృతజ్ఞతలు చెప్పింది.



# సింగిల్ స్క్రీన్ ధరలు పెంచేదే లేదు..

**తెలంగాణ ఎగ్జిబిటర్ల కీలక నిర్ణయం**

తెలంగాణ ఎగ్జిబిటర్లు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇండస్ట్రీ బాగుండాలంటే పర్సంటేజీ విధానంలో సింగిల్ స్క్రీన్లు రన్ చేయడం తప్పనిసరి అని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ అభిప్రాయపడ్డది. తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసి యేషన్ సమావేశంలో ఈ విషయంలో ఎగ్జిబిటర్లంతా ఓ నిర్ణయానికి వచ్చామన్నారు. దిల్ రాజు సోదరుడు, నిర్మాత శిరీష్ మాట్లాడుతూ.. సింగిల్ స్క్రీన్ ధరలు పెంచొద్దని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎగ్జిబిటర్స్ బ్రతుకు పోరాటం. ఈ పర్సంటేజ్ విధానాన్ని నిర్మాతలంతా అర్థం చేసుకోండి. మాకు మద్దతు ఇవ్వండి. తెలుగులో సింగిల్ స్క్రీన్స్ అంతరించిపోతున్నాయి. ఇప్పుడంతా ఓటీటీలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. థియేటర్‌ను పక్కన పెట్టేస్తున్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లు కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రభుత్వం జీవో ఇచ్చినా తాము ధరలు పెంచమని.. ఇది ప్రేక్షకులకు ఇస్తున్న హామీ అని ప్రకటించారు.మరోవైపు సింగిల్ స్క్రీన్లను గోడౌన్‌కు అద్దెకు ఇస్తే ఇంతకంటే ఎక్కువ డబ్బులు వస్తాయని ఎగ్జిబిటర్ నరేందర్ అన్నారు. ఎగ్జిబిటర్ శ్రీధర్ మాట్లాడుతూ.. 2008 నుంచి పర్సంటేజ్ కోసం కొట్లాడుతున్నాం. హరిహరవీరమల్లు సమయంలో మాట్లాడితే థియేటర్లు మూసేస్తున్నామని నెగెటివ్ ప్రచారం చేశారు. అన్నీ ప్రొడక్షన్ కంపెనీలు నిదానంగా పర్సంటేజ్ పద్ధతి వైపే వస్తున్నాయి. అందరూ ఈ విధానానికి వస్తే మేము థియేటర్లు నడుపుతామన్నారు.

# చాలా మంది నా మసిల్స్‌పై కామెంట్లు చేశారు

**భారత మహిళల క్రికెట్ స్టార్ స్మృతి మంధానా**

ఈమధ్య ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో స్మృతి మంధానా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒకసారి తాను చేతులు స్పష్టంగా కనిపించే డ్రెస్ వేసుకున్నానని తెలిపింది. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయిన తర్వాత చాలా మంది తన మసిల్స్‌పై కామెంట్లు చేశారని చెప్పింది.అథ్లెట్‌గా ఉండే వ్యక్తికి మసిల్స్ ఉండటం సాధారణమని, అది గర్వపడాల్సిన విషయమని స్మృతి తెలిపింది. "మేము ఫిట్‌గా ఉండేందుకు జిమ్‌లో చాలా కష్టపడతాం. మహిళా క్రీడాకారిణులు ప్రతిరోజూ ట్రైనింగ్ తీసుకుంటారు. శరీరం బలంగా ఉండాలి. ఫిట్‌నెస్‌ను ప్రశంసించాలి కానీ ట్రోల్ చేయకూడదు" అని ఆమె చెప్పింది.నాకు మంచి మసిల్స్ ఉన్నాయని కూడా ట్రోల్ చేశారు. అది చాలా ఫన్నీ విషయం" అని స్మృతి నవ్వుతూ చెప్పింది. ఆమె వ్యాఖ్యలకు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున మద్దతు లభించింది. చాలా మంది అభిమానులు ఆమె ధైర్యాన్ని ప్రశంసించారు.మహిళా అథ్లెట్లను వారి ప్రతిభ కంటే రూపం ఆధారంగా ఎక్కువగా జడ్జ్ చేస్తారని కొందరు నెటిజన్లు కామెంట్లు చేశారు. పురుష క్రికెటర్ల విషయంలో ఇలాంటి ట్రోలింగ్ చాలా తక్కువగా ఉంటుందని కూడా అభిప్రాయపడ్డారు. ఇది స్మృతి మంధానాకు మొదటిసారి ఎదురైన ట్రోలింగ్ కాదు. గతంలో బెంగళూరులో జరిగిన ఒక ఈవెంట్‌లో తీసిన ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అప్పట్లో కూడా కొందరు ఆమె రూపంపై నెగటివ్ కామెంట్లు చేశారు. అయితే అభిమానులు మాత్రం ఆమెకు బలంగా మద్దతుగా నిలిచారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులు సృష్టించిన స్మృతి మంధానా ప్రస్తుతం మహిళల క్రికెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన ఆటగాళ్లలో ఒకరిగా కొనసాగుతోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609